



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com





## ఉమ్మడి వరంగల్

హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు

ఆదివారం | 26 | జనవరి | 2025 | పేజీలు : 21










సూర్య
తెలుగు దినపత్రిక
www.suryaa.com
ఉమ్మడి వరంగల్
హన్మకొండ, వరంగల్, జనగామ, మహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి, ములుగు
ఆదివారం | 26 | జనవరి | 2025 | పేజీలు : 21




## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన యూరప్ లు



3 లో

# మన జీవితానికి మనమే భద్రత

**రోడ్డు భద్రతా నియమావళిని ప్రతి ఒక్కరు పాటించాలి**

**తప్పు చేస్తూ ఎదుటి వారిని ప్రాణాలు తీసే హక్కు ఎవరికీ లేదు**

**గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి సీతక్క**



ములుగు, సూర్య ప్రతినిధి జనవరి 25 (మేజర్ న్యూస్): రోడ్డు భద్రత నియమావళిని ప్రతి ఒక్కరూ పాటిస్తూ ప్రమాదాలకు చోటు ఇవ్వద్దని, మన జీవితానికి మనమే భద్రత అని గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. శనివారం ఉదయం జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా 3 కిమి రన్నింగ్ పోటీలు సాధన స్కూల్ నుండి ములుగు బస్టాండ్ వరకు నిర్వహించారు. జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క, మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పో రిక బలరాం నాయక్,

మిగతా 3లో..



## రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలి

**రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ**

**పోచమ్మ మైదానం నుండి ఎంజిఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీని సిపి అంబర్ కిషోర్ ఝాతో కలసి ప్రారంభించిన మంత్రి కొండా సురేఖ**

**స్వయంగా ద్విచక్ర వాహనాన్ని నడిపిన మంత్రి కొండా సురేఖ**

వరంగల్ ప్రతినిధి, జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య: రోడ్డు భద్రతా నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని రాష్ట్ర అటవీ, పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు.జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవం సందర్భంగా శనివారం వరంగల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో వరంగల్ లోని పోచమ్మ మైదానం నుండి ఎం జి ఎం ఆసుపత్రి వరకు నిర్వహించిన రెండు కిలోమీటర్ల ద్విచక్ర వాహన ర్యాలీని వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝాతో కలసి మంత్రి ప్రారంభించారు. స్వయంగా మంత్రి కొండా సురేఖ ద్విచక్ర వాహనాన్ని నడిపారు. మీడియా ప్రతినిధుల కు హెల్మెట్ లను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి

మిగతా 3లో..

## నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు



6 లో



## ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పత్రికలు

**ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్**

**సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్**

3 లో

## ములుగు ఓఎస్డి ముందు లొంగిపోయిన మావోయిస్టు పార్టీ దళ సభ్యురాలు



5 లో

# మన జీవితానికి మనమే భద్రత





మొదటి పేజీ తరువాయి..

జిల్లా కలెక్టర్ దివాకర టీ.ఎస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ బానోతు రవిచందర్, జిల్లా కబడ్డీ అసోసియేషన్ ప్రెసిడెంట్ పైడాకుల అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ నాణ్యమైన ఆహారాన్ని తీసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆరోగ్యకరంగా ఉండాలని, సహజ సిద్ధమైన కూరగాయలను తీసుకోవాలని అన్నారు. తప్పులు చేస్తూ ఎదుటి వారి ప్రాణాలను తీసి హక్కు ఎవరికీ లేదని, ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ నియంత్రణ అలవర్చుకోవాలని సూచించారు. నేడు అధిక సంఖ్యలో రోడ్డు ప్రమాదాలు తప్పు దారులలో వాహనాలను నడపటం, అధిక వేగం, హెల్మెంట్ ధరించకపోవడం, మద్యం సేవించి వాహనాలను నడపడం వలన ప్రమాదాలు చోటుచేసుకుని ఎంతో విలువైన ప్రాణాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశంలో గత సంవత్సరం నాలుగు లక్షల 70 వేల రోడ్డు ప్రమాదాలు జరగగా లక్ష 73 వేల మంది ప్రాణాలు కోల్పోయారని, మన జిల్లాలో 45 మంది మృత్యువాత పడ్డారని అన్నారు. రోడ్డు భద్రత నియమావళి పై మండలాల వారీగా అవగాహన సదస్సులు నిర్వహించాలని సూచించారు. 20 సంవత్సరాలు నిండిన యువతి, యువకులకు మాత్రమే తల్లిదండ్రులు వాహనాలు ఇప్పించాలని, తినే తిండి పీల్చే గాలి స్వచ్ఛంగా ఉంటేనే ఆరోగ్యకరంగా ఉంటారని అన్నారు. ఆరోగ్యాన్ని కాపాడే కషాయాన్ని సైతం తీసుకోవచ్చని, ఆరోగ్యకరంగా ఉండేందుకు ప్రతి ఒక్కరూ వ్యాయామం చేయాలని అన్నారు. నేటి రోజులలో రోడ్డుపై లభించే తినుబండారాలను విచ్చల విడిగా తినడం వలన చిన్నపిల్లలకు సైతం గుండె జబ్బులు క్యాన్సర్ లాంటి వ్యాధులు వస్తున్నాయని, ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాలలో సహజసిద్ధమైన కూరగాయలను సాగు చేయాలని అన్నారు. రానున్న రోజులలో జిల్లాలో ఎలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ బలరాం నాయక్ మాట్లాడుతూ ములుగు జిల్లా గిరిజన ప్రాంతంతో కూడి ఉందని, రోడ్డు భద్రత నియమావళిని పూర్తిగా అవగాహన చేసుకున్న



అనంతరమే వాహనాలు నడపాలని అన్నారు. ఎట్టి పరిస్థితుల్లో మద్యం సేవించి వాహనాలు నడపవద్దని, రోడ్డు భద్రతా నియమావళిని పాటించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ దివాకర్ టి.ఎస్. మాట్లాడుతూ తాను కళాశాల లో విద్యను అభ్యసిస్తున్న సమయంలో రోడ్డు నియమావళిని పూర్తిస్థాయిలో అవగాహన చేసుకున్నానని, ప్రతి ఒక్కరి జీవితం ఎంతో విలువైనదని అన్నారు. జీవితం పోతే తిరిగి రాదని, రోడ్డు ప్రమాదాలలో విలువైన ప్రాణాన్ని తీసుకోవద్దని వికలాంగులుగా మారవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు శాఖ అధికారులు, సిబ్బంది, వివిధ శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, యువతి యువకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## రామప్ప దేవాలయాన్ని సందర్శించిన యూరప్ లు



వెంకటాపూర్(రామప్ప) జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య : ములుగు జిల్లా వెంకటాపూర్ మండలం పాలంపేట గ్రామంలో ఉన్న ప్రపంచ ప్రసిద్ధి చెంది యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని యూరప్ దేశస్తులు శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు రామలింగేశ్వర స్వామిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు. అనంతరం టూరిజం గైడ్ వెంకటేష్ ఆలయ చరిత్రను వారికి తెలపగా వారు ఆలయ శిల్పకళా సంపద ను వీక్షించి మంత్ర ముగ్ధులయ్యారు. అక్కడి నుంచి సరస్సు వద్దకు చేరుకుని బోటులో షికారు చేస్తూ ప్రకృతి అందాలను ఆస్వాదించారు.



## రోడ్డు భద్రతా నియమాలను పాటించి

# ప్రమాదాలకు దూరంగా ఉండాలి

మొదటి పేజీ తరువాయి..

కొండా సురేఖ జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలయాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రోడ్డు పై ప్రయాణించేటప్పుడు ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ను తప్పకుండా ధరించాలని, మద్యం సేవించి వాహనాలను నడపవద్దని, వాహనం నడిపే క్రమంలో సీట్ బెల్ట్ ధరించాలని తెలిపారు. ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా పాటించాలని పేర్కొన్నారు. ప్రమాదాలు ఎక్కువ శాతం ప్రజల నిర్లక్ష్యం తోనే జరుగుతాయని, వాటిని తగ్గించేందుకు ప్రతి వాహనదారుడు కృషిచేయాలని సూచించారు. ప్రమాదాలకు గురై మృత్యువాత పడుతున్న వారు నిండు ప్రాణాలను కోల్పోతుండగా, వారి కుటుంబాలకు కూడా తీరని నష్టం కలుగుతున్నదని అన్నారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, చిన్న చిన్న సరదాలకు పోయి నిర్లక్ష్యంతో వాహనాలు నడిపి ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు తీరని శోకం మిగిల్చవద్దని హితవు పలికారు. రోడ్డు దుర్ఘటనలలో అత్యధికంగా ద్విచక్రవాహనదారులు ప్రమాదాలకు గురవుతూ ప్రాణాలు కోల్పోతున్నారని, ఎంతో మంది క్షతగాత్రులుగా మారుతున్నారని అన్నారు. హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే దాదాపు 90 శాతం వరకు ప్రాణాపాయం బారి నుండి తమను తాము కాపాడుకునేందుకు ఆస్కారం ఉంటుందని సూచించారు. ప్రతి ఒక్కరు హెల్మెట్ ధరించడాన్ని అలవాటుగా చేసుకోవాలని, దీనిని కనీస బాధ్యతగా భావించాలని పిలుపునిచ్చారు. ప్రమాదాల నియంత్రణ కోసం వాహనాల తనిఖీలు నిర్వహిస్తూ, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు ట్రాఫిక్ నిబంధనలను




విధిగా పాటించినప్పుడే ప్రమాదాలకు కళ్లెం వేయవచ్చని సూచించారు. హెల్మెట్ల వినియోగం అత్యావశ్యకం, సురక్షితం అనే విషయాన్ని ప్రతి ఒక్కరికి అవగాహన కల్పించేందుకు విస్తృత స్థాయిలో కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. అనంతరం సిపి అంబర్ కిషోర్ ఝూ మాట్లాడుతూ జిల్లా పోలీసు, రవాణా వ్యవస్థ వివిధ అవగాహన కార్యక్రమాలను నిర్వహిస్తూ ప్రమాదాల నివారణకు కృషి చేస్తున్నదని తెలిపారు. కార్యక్రమంలో ఎం జి ఎం సూపరింటెండెంట్ మురళి, నెహ్రూ యువ కేంద్ర అధికారి అన్వేష్, పోలీస్ శాఖ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, తదితరులు పాల్గొన్నారు.







## నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 25 (మేజర్ న్యూస్): నిష్పక్షపాతంగా ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఓటును మించి ఏమీ లేదు-నేను కచ్చితంగా ఓటు వేస్తాను అనే థీమ్ తో జరిగిన 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్, రెవెన్యూ అదనపు కలెక్టర్ సిహెచ్ మహేందర్ జి, స్థానిక సంస్థలు అదరపు కలెక్టర్ సంపత్ రావు లతో కలిసి పాల్గొని ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు ఓటింగ్ ప్రాముఖ్యత ప్రతి ఒక్కరికి తెలియజేయడం కోసం జనవరి 25వ తేదీని జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకోవడం జరుగుతుందని తెలిపారు. ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు కుల మతాలకు రాగద్వేషాలకు అతీతంగా నిష్పక్షపాతంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని 18 సంవత్సరాల నిండిన యువతి యువకులు తప్పనిసరిగా ఓటు హక్కు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యంలో ప్రతి ఒక్క ఓటరు బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవడం జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రధాన ఉద్దేశం అని ఓటు హక్కు ప్రాముఖ్యతపై అందరికీ అవగాహన కల్పించి 18 సంవత్సరాలు నిండిన యువతకు ఓటు హక్కు కల్పించాలని పేర్కొన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా కలెక్టరేట్ ఆవరణలో రెవెన్యూ ఉద్యోగుల ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలో గెలుపొందిన వారికి జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్ బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై అధికారి రంపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎస్సీ కార్పొరేషన్ అధికారి తులా రవి,జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓటు హక్కు వజ్రాయుధము

### జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య ): ప్రజాస్వామ్య ములో ఓటు హక్కు వజ్రాయుధమని 18 సంవత్సరాలు పూర్తి అయిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం మహబూబాబాద్ జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో 15 వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని అధికారులు, ఉద్యోగులతో ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా స్వేచ్ఛగా తమ ఓటు హక్కు వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం 15 వ జాతీయ ఓటరు దినోత్సవము సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యం లో ఓటు హక్కు ఎంతో విలువైనదని అందరు ఓటు హక్కు ప్రాధాన్యతను గుర్తించాలని, ప్రతి ఒక్కరు ఓటు హక్కుపై అవగాహన కలిపించికోవాలని కలెక్టర్ సూచించారు. పద్దెనిమిది సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటరుగా నమోదు కావడంతో పాటు, ఎన్నికల్లో విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా 18 సంవత్సరాలు పూర్తి అయిన వారికి ఓటు హక్కు కలిపిస్తూ ఎపిక్ కారడ్స్ పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టోప్పో, వీరభ్రహ్మ చారి, జిల్లా అధికారులు, ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.









# ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు

### ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలి

### 18 ఏళ్లు నిండిన యువ ఓటర్లు ఖచ్చితంగా ఓటరుగా నమోదు చేసుకోవాలి

### జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

జనగామ అర్బన్, జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య: ప్రజాస్వామ్యంలో అత్యంత విలువైనది ఓటు హక్కు అని, ఓటు హక్కు కలిగిన ప్రతి ఒక్కరు తమ ఓటును వినియోగించుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం, జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమర్, (రెవెన్యూ) రోహిత్ సింగ్, డీసీపీ రాజ మహేంద్ర నాయక్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ముందుగా అందరికీ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. గత ఏడాది నిర్వహించిన పార్లమెంట్, ఎంఎల్సీ ఎన్నికలకు జిల్లాలో మొత్తం 865 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా విజయవంతంగా చేపట్టామన్నారు. జిల్లాలో 7 లక్షల 62 వేల మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని, ఇందులో యువ ఓటర్లు పదిహేను వేల మంది ఉన్నారని తెలిపారు. వయోవృద్ధుల ఓటర్లు నాలుగు శాతం వరకు ఉన్నారని, స్వీప్ కార్యక్రమాల్లో భాగంగా ప్రతి మండలంలో ఓటు హక్కు గురించి ఓటరుకు అవగాహన కల్పించామని వివరించారు.జిల్లాలోని ప్రతి పాఠశాల, కళాశాలల్లో నిర్వహించే ప్రత్యేక క్యాంపెయిన్ ల ద్వారా, ఎన్నికల కమిషన్ పోర్టల్ ద్వారా, ఓటరు యాప్ ద్వారా, 1950 టోల్ ఫ్రీ నంబర్ ద్వారా, బూత్ స్థాయి కేంద్రాల ద్వారా కొత్త ఓటరుగా, అలాగే ఎవరికైనా ఏమైనా మార్పులు, చేర్పులు ఉంటే కూడా నమోదు చేసుకోవచ్చని వెల్లడించారు. ఈ ఏడాది థీమ్ వచ్చేసి ₹నథింగ్ లైక్ ఓటింగ్.. ఐ ఓట్ ఫర్ సూర్ అనే నినాదంతో ప్రజాస్వామ్యంలో ఓటుకు మించి ఏదీ లేదు.. ఖచ్చితంగా నేను ఓటు వేస్తాను అనే ఉద్దేశమని పేర్కొన్నారు. భారతదేశం.. విభిన్న సంస్కృతి, సంప్రదాయాలతో అతి పెద్ద ప్రజాస్వామ్య దేశంగా అవతరించిందన్నారు. ఇంతటి ఘనత గల భారతదేశంలో ఓటు హక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగించుకోవాలన్నారు. రాబోయే పంచాయతీ, మునిసిపల్ ఎన్నికల్లో అర్హులైన ఓటర్లు ప్రలోభాలకు గురికాకుండా యువత, వివిధ వర్గాలకు చెందిన వారు ఎక్కువగా పాల్గొనాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలని ఓటర్లకు పిలుపునిచ్చారు.అనంతరం అదనపు కలెక్టర్లు, డీసీపీ లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు అనేది శక్తిమంతమైన ఆయుధమని, ఓటును అమ్ముకోకుండా బాధ్యతగా ఓటును వేయాలని తెలిపారు. అనంతరం ఓటు ప్రాముఖ్యతపై యువ, వయోవృద్ధుల ఓటర్లు ఉపన్యాస సందేశాన్ని ఇచ్చారు. జిల్లా ఎన్నికల అధికారి, అదనపు కలెక్టర్లు, జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్థులు, తదితరులు ఓటరు ప్రతిజ్ఞ చేశారు. ఈ మేరకు కొత్తగా నమోదైన యువ ఓటర్లకు వచ్చిన ఓటరు కార్డులను అందించారు. బూత్ స్థాయి సిబ్బందికి మొమెంటో లతో పాటు ప్రశంసాపత్రాలను అందజేశారు.అంతకు ముందు ఓటరు దినోత్సవం నేపథ్యంలో సాంస్కృతిక సారథి కళాకారులు ఓటు హక్కుపై పాడిన పాటలు ఎంతగానో స్ఫూర్తిని నింపాయి. కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ వి. సుహాసిని, ఆర్డీవో గోపీరాం, డీఆర్డీఓ వసంత, తహసీల్దార్ హుస్సేన్, కలెక్టరేట్ ఏఓ మన్సూర్, వివిధ శాఖలకు చెందిన జిల్లా స్థాయి అధికారులు, సిబ్బంది, వివిధ పాఠశాలల విద్యార్థులు, వయోవృద్ధులు, ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.





# 4 సంక్షేమ పథకాల అమలుకు

# నేడు అట్టహాసంగా శ్రీకారం

### అధికారులకు దిశానిర్దేశం చేసిన కలెక్టర్

జనగామ అర్బన్, జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను నేటి నుంచి శ్రీకారం చుట్టడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ తెలిపారు.ప్రతి మండలంలో ఒక గ్రామాన్ని ఎంపిక చేసి, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభించాలని అధికారులకు సూచించారు. రాష్ట్ర సచివాలయం నుంచి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎ.శాంతికుమారి శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష జరిపారు. ప్రతిష్టాత్మక నాలుగు సంక్షేమ పథకాల అమలు కోసం చేపట్టాల్సిన చర్యల గురించి తెలిపారు.అనంతరం అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్, (రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌ జూమ్ మీటింగ్ ద్వారా సంబంధిత అధికారులకు దిశానిర్దేశం చేశారు. సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమానికి ప్రతి మండలంలో ఒక గ్రామం చొప్పున ఎంపిక చేసుకోవాలన్నారు. ఎంపిక చేసిన ప్రతీ గ్రామంలోనూ పథకాల ప్రారంభోత్సవానికి పక్కాగా ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఎలాంటి తప్పిదాలు, గందరగోళానికి తావు లేకుండా అన్ని







జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. వేదిక, షామియానా, తాగునీరు వంటి సదుపాయాలు అందుబాటులో ఉండేలా ఏర్పాట్లను చేయాలన్నారు. ప్రజాప్రతినిధులను ముఖ్య అతిథులుగా ఆహ్వానించాలని, మధ్యాహ్నం ఒంటి గంటకు సంక్షేమ పథకాల అమలుకు శ్రీకారం చుట్టాలన్నారు. ఎంపిక చేసిన గ్రామంలోనే నాలుగు పథకాల అమలును ప్రారంభించాలని కలెక్టర్ సూచించారు. ముందుగా ముఖ్యమంత్రి సందేశంతో కూడిన వీడియోను ప్రదర్శించాలన్నారు. ఒక్కో పథకానికి గాను ప్రత్యేకంగా ఒక్కో బృందాన్ని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార భద్రత కార్డులకు తహసీల్దార్ నేతృత్వంలో, ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ఎంపీడీఓ ఆధ్వర్యంలో, రైతు భరోసాకు మండల వ్యవసాయ అధికారి నేతృత్వంలో, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి గాను ఏ.పీ.ఓ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను నియమించాలని సూచించారు. మండల ప్రత్యేక అధికారులు ఓవరాల్ ఇంచార్జీలుగా వ్యవహరిస్తూ నాలుగు సంక్షేమ పథకాల అమలు ప్రారంభోత్సవ కార్యక్రమం విజయవంతం అయ్యేలా పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. జూమ్ సమీక్షలో జెడ్పీ సీఈఓ మాధురీ షా, డిప్యూటీ సీఈఓ సరిత, ఆర్డీవోలు గోపీరాం, వెంకన్న, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, హనుమాన్ నాయక్, మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, అన్ని మండలాల ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, తహసీల్దార్ లు, తదితరులు పాల్గొన్నారు.




## ములుగు ఓఎస్డి ముందు మావోయిస్టు పార్టీ దళ సభ్యురాలు లొంగిపాటు

### అజ్ఞాతం విడి జనజీవన స్రవంతిలో కలవాలని పోలీసుల పిలుపు

ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 25 (మేజర్ న్యూస్ సూర్య): భద్రాద్రి కొత్తగూడెం అల్లూరి సీతారామరాజు డివిజన్ కమిటీకి చెందిన మావోయిస్టు దళ సభ్యురాలు మడవి మంగ్లీ అలియాస్ నవ్య శనివారం ములుగు ఓఎస్ డి గీతే మహేష్ బాబాసాహెబ్ ఎదుట లొంగిపోయారు. మంగ్లీ 2018 నుండి నేటి వరకు పలు ఎదురుకాల్పుల్లో పలువురిని హత్య చేసిన సంఘటనలో మంగ్లీ నిందితురాలని ఈ సందర్భంగా పోలీస్ అధికారులు తెలిపారు. చిన్నతనంలోనే తండ్రిని కోల్పోయి మలేషియా కమాండర్ ప్రోత్సాహంతో మొదట సభ్యులుగా 2018 లో మావోయిస్టు పార్టీ లో చేరిన మంగ్లీ పార్టీలో పనిచేస్తుందని తెలిపారు. పార్టీలో పని చేస్తూనే దళ కమాండర్ని వివాహం చేసుకోగా పుట్టపాడు అటవీ ఎంపికౌంటర్లో మంగ్లీ భర్త రాజేష్ చనిపోయాడని తెలిపారు. కాలం చెల్లిన సిద్ధాంతాలతో మావోయిస్టు ఏమీ సాధించలేరని స్వచ్ఛందంగా లొంగిపోయి జనజీవన స్రవంతిలో కలవాలని ఈ సందర్భంగా ఎస్పీ శబరిష్, ఓఎస్డి గీతే మహేష్ బాబా సాహెబ్ పిలుపునిచ్చారు.

## ములుకనూరు డెయిరీని సందర్శించిన విదేశీయులు



భీమదేవరపల్లి, జనవరి 25(మేజర్ న్యూస్ సూర్య): హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరు మహిళ సహకార డెయిరీని శనివారం ఫ్రెంచ్ దేశస్తులు సందర్శించారు. అగ్రిపాస్ అగ్రి టూర్ లో భాగంగా 50 మంది ఫ్రెంచ్ దేశస్తులు డెయిరీ స్థాపన విధానాన్ని, పాడి రైతులకు డెయిరీ వల్ల కలిగే లాభాలను తెలుసుకున్నారు. పాడి పశువుల సంరక్షణ సేవలను, సబ్సిడీ, డెయిరీ ప్లాంట్ ప్రాసెసింగ్ విధానాన్ని, పాల పరీక్ష పద్ధతులను డెయిరీ జీఎం భాస్కర్ రెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాణ్యతలో రాజీ లేకుండా డెయిరీ అందిస్తున్న సేవలను వారు అభినందించారు. అనంతరం గేదెల నుంచి పాలు తీయు విధానం, గడ్డి విత్తనాల సాగు విధానాన్ని ఆసక్తిగా తిలకించారు.



# ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పత్రికలు

### ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్

### సూర్య నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరించిన ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్

మరిపెడ,జనవరి 25,మేజర్ న్యూస్(సూర్య): ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా పత్రికలు ముఖ్య పాత్ర పోషిస్తున్నాయని ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే డా. రామచంద్రనాయక్ అన్నారు. మరిపెడ మండలంలో సూర్యదిన పత్రిక 2025 నూతన సంవత్సర క్యాలెండర్ ను ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ ఆవిష్కరించారు. సూర్య క్యాలెండర్ ఆవిష్కరణలో భాగంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో పత్రికల పాత్ర చాలా కీలకమైంది అని సమాజానికి ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారిధి గా పత్రికలు ముఖ్యమైన పాత్ర పోషిస్తాయని పత్రికలకు స్వేచ్ఛ చాలా ముఖ్యమైందని వివిధ పత్రికలలో పని చేసే జర్నలిస్టులకు స్వేచ్ఛ ఉండాలన్నారు ఎవరికి భయపడకుండా నిర్భయంగా వార్తలు రాసి నిజా నిజాలను లెక్క తేల్చాల్సిన అవసరం పాత్రికేయులపై ఉందన్నారు. పత్రికా




రంగంలో నూతన వరవడితో మనది కాలంలోనే అనధికాలంలోనే విశ్వసనీయమైన సమాచారాన్ని అందించే పత్రికలలో సూర్య పత్రిక ఒకటి అని అన్నారు.ఈ కార్యక్రమంలో మరిపెడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా నాయకులు గుగులోతు రవి నాయక్,జిల్లా స్టాఫ్ రిపోర్టర్ షేక్ సత్తార్ పాషా,మరిపెడ మండల రిపోర్టర్ తిరుపతి నాయక్, కురివి రిపోర్టర్ శ్రీశైలం,దంతాలపల్లి రిపోర్టర్ విజేందర్ తదితరులు ఉన్నారు.





# ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధం

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

### జిల్లా కేంద్రంలో ఓటర్ అవగాహన ర్యాలీ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 25 మేజర్ న్యూస్: ఓటు హక్కు ప్రజల చేతిలో వజ్రాయుధమని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. శనివారం ఐడిఓసి కార్యాలయ సమావేశ హాల్లో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా నిర్వహించిన ఓటరు అవగాహన సదస్సులో జిల్లా కలెక్టర్






రాహుల్ శర్మ పాల్గొని నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లకు గుర్తింపు కార్డులు, వయోవృద్ధులైన ఓటర్లుకు సన్మానం, ఓటుహక్కు వినియోగంపై విద్యార్థులకు నిర్వహించిన వ్యాస రచన, డ్రాయింగ్, వకృత్వ పోటీల్లో విజేతలకు, అలాగే ఎన్నికల విధుల్లో ప్రతిభ కనబరిచిన అధికారులకు బి.ఎల్.ఓ లకు ప్రశంషా పత్రాలు, మెమెంటోలు అందచేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని ప్రజా స్వామ్య వ్యవస్థ పదిలంగా




ఉండాలన్నా, ప్రజల గొంతుకలు వినపడాలన్న ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కు వినియోగించుకోవడం తప్పని సరి అని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముందుగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియం నుండి జయ శంకర్ విగ్రహం వరకు నిర్వహించిన ఓటరు అవగాహన ర్యాలీని అధికారులతో కలిసి అదనపు కలెక్టర్ అశోక్ కుమార్ జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో టీఎస్సెస్ కళాకారులు ఓటు హక్కు వినియోగంపై ఆట పాటలు ఆకర్షించాయి.ఈ కార్యక్రమంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, ఆర్డిఓ రవి, తహశీల్దార్ శ్రీనివాసరావు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు అబ్బాస్, ఇమామ్ తదితరులు పాల్గొన్నారు.

---



## ఎస్సారెస్పీ కాలువ నీరు రాకరోడ్డుపై బైఠాయించిన రైతులు



నెల్లికుదురుజనవరి 25 మేజర్ న్యూస్(సూర్య): పంట పొలాల సాగుకు అవసరమయ్యే ఎస్సారెస్పీ కాలువ నీరుఇంతవరకు అందడం లేదనిరైతుల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.శనివారం మండల శివారు జామ్లతండాక్రాస్ రోడ్డు వద్ద రైతులురోడ్డుపై బైఠాయించిధర్నా చేపట్టారు.రైతుల ఆందోళనతో రాకపోకలు నిలిచి ప్రజలకు అంతరాయం కలగడంతోవెంటనే స్పందించిన పోలీసులు ఎస్సారెస్పీ మండల ఏఈవినయ్ తో చర్చించి ఆందోళనను విరమింప చేశారు. అనంతరం రైతులు మాట్లాడుతూజామ్లు తండా,పీన్య తండా,వస్త్రాం తండాల లోసుమారు 200 ఎకరాలకుఈ కాలువ నీరుతోపంట సాగు అవుతుందని అలాంటిది ఇంతవరకుఎస్ ఆర్ ఎస్ పి కాలువనీరురాక పంట నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలోగూగులోతు చంద్రు, సంతోష్, బిక్ష, లక్ష్మణ్, హనుమ, వీరన్న, కిషన్,బిచ్చ,యాకుబ్ తదితరులు పాల్గోన్నారు. ఈ విషయంపై డి ఈ రాందాస్ వివరణ అడగగాసుమారు 24 కిలోమీటర్ల ఎస్సారెస్పీ కాలువపరిసర పంట చేల్ల నుంచి పంట అనంతరం వచ్చే చెత్తనుకాలువలో వేయడం వల్లక్రమంగా పేరుకుపోయినీరు ప్రవహించడానికి ఇబ్బందిజరిగి కాలువకు గండ్లు పడుతున్నాయని,క్రమంగా మరమ్మత్తులు చేసుకుంటూరైతుల పంట పొలాలకు నీరు అందించే ప్రయత్నం చేస్తున్నామని అన్నారు.రైతులెవ్వరు అధైర్య పడవద్దని ఒకటి రెండు రోజులలో నీరు అందుతుందని తెలియజేశారు.

# నకిలీ నోట్లను విక్రయిస్తున్న ముఠా అరెస్టు




హనుమకొండ, జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: ఒక లక్షకు నాలుగు రెట్లు అధికంగా నకిలీ నోట్లు అందజేస్తామని నకిలీ నోట్ల విక్రయాలకు పాల్పడతున్న ఎనిమిది మంది ముఠా సభ్యులను కేయూసి పోలీసులు అరెస్టు అరెస్టు చేసారు. వీరి నుండి భారీ మొత్తంలో అసలు నోట్లు 38లక్షల 84వేల రూపాయలతో పాటు, 21లక్షల రూపాయల నకిలీ నోట్లు, నకిలీ నోట్ల ముద్రణకు అవరమైన తెల్లకాగితాలు, ఒక కారు, ఆటో,తొమ్మిది సెల్ఫోన్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.పోలీసులు అరెస్టు చేసిన వారిలో మణికాల కృష్ణ ఎర్రగొల్ల శ్రీనివాస్, బిజిని వేముల వెంకటయ్య, దరామ్సోత్ శ్రీను,తేజావత్ శివ, గుగ్లోత్ వీరన్న,ఉడుతా మల్లేష్ ఎర్రగొల్ల అజయ్ లుగా పోలీసులు గుర్తించారు.ఈ అరెస్టుకు సంబంధించి వరంగల్ పోలీసు కమిషనర్ అంబర్ కిషోర్ ఝా వివరాలను వెల్లడిస్తూ పోలీసులు అరెస్టు చేసిన ప్రధాన నిందితుడు మణికాల కృష్ణ గొర్రెల వ్యాపారం నిర్వహించేవాడని తెలిపారు. వ్యాపారం ద్వారా నిందితుడికి వచ్చే అదాయం తన అవసరాలకు సరిపోకపోవడంతో సులభంగా డబ్బు సంపాదించాలని ఓ స్కెచ్ వేసాడు. ఈ ప్లాన్లో భాగంగా నిందితుడు ప్రధానంగా గొర్రెల వ్యాపారం ద్వారా పరిచయమైన వ్యక్తులతో తనకు అడవిలో డబ్బులతో కూడిన డ్రమ్ము దొరికిందని అందులోని డబ్బు వినియోగిస్తే తన కుటుంబంలో ఆరోగ్య సమస్యలు లేదా ఇతర సమస్యలు ఎదురౌవుతున్నాయని నమ్మించేవాడు. తనకు ఎవరైన ఒక లక్ష రూపాలు ఇస్తే వారికి అ డ్రమ్ములోని డబ్బు రెండింతలు ఇస్తానని, అలాగే ఒక లక్ష ఇస్తే నాలుగు రెట్లు అధికంగా నకిలీ నొట్లను ఇస్తానని నమ్మించేవాడు. ఇదే తరహాలో నిందితుడు రెండవ నిందితుడైన హనుమకొండ జిల్లా కేశవాపూర్ గ్రామానికి చెందిన ఎర్రగొల్ల శ్రీనివాస్తో పరిచయం కావడంతో ప్రధాన నిందితుడు శ్రీనివాస్ వద్ద తాను అనుకున్న ప్లాన్ను అమలు చేశాడు. ప్లానులో భాగంగా పాల్వంచ అడవిలో ముందుగా అసలు, నకిలీ రూపాయల నోట్లతో భద్రపర్చిన డ్రమ్ము నుండి అసలు ఐదు వందల రూపాయాల నొట్ల కట్టను ప్రధాన నిందితుడు శ్రీనివాస్కు చూపించడంతో అవి అసలు నోట్లని నమ్మిన శ్రీనివాస్ పదిలక్షల అసలు నోట్లగాను ఇరువై లక్షల రూపాయలు అలాగే ఐదు లక్షల అసలు నోట్లకు ఇరువై లక్షల రూపాయల నకిలీ నోట్లు మార్పిడి చేసుకొనేందుకు నిందితుల ఇద్దరి మధ్య అంగీకారం కుదిరింది. కాని తనకు డబ్బును హనుమకొండకు తీసుక వచ్చి అందజేస్తేనే నేను ఈ ఒప్పందానికి అంగీకరిస్తానని నిందితుడైన శ్రీనివాస్ ప్రధాన నిందితుడి కి షరతు పెట్టడంతో ఇందుకు ప్రధాన నిందితుడు అంగీకరించినట్లు తెలిపారు. నిందితుల ఇద్దరు మధ్య జరిగిన ఒప్పందం ప్రకారం ప్రధాన నిందితుడు ప్రస్తుతం అరెస్టు చేసిన మరో నలుగురు నిందితులతో కారులో శుక్రవారం కేయూసి అవుటర్ రింగ్రోడ్డుపై పెగడపల్లి క్రాడ్ రోడ్డ వద్దకు చేరుకోగా అప్పటికే అక్కడే ఉన్న శ్రీనివాస్ మరో ఇద్దరు నిందితులతో కల్సి అసలు డబ్బుతో పాటు నకిలీ నోట్లను మార్పిడి చేసుకుంటున్న తరుణంలో పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు నిందితులు అనుమానస్పదంగా కనిపించడంతో పోలీసులు ఈ ముఠా సభ్యులందరిని అదుపులోకి తీసుకొని వారి వద్ద ఉన్న బ్యాగులు, కారులో తనీఖీ చేయడంతో పెద్ద మొత్తంలో అసలు నగదుతో పాటు, నకిలీ నోట్లతో పాటు నకిలీ నోట్ల ముద్రణకు అవసరమైన తెల్లకాగితాలను గుర్తించిన పోలీసులు వారిని అదుపులోని తీసుకోని విచారించగా నిందితులందరు నేరాన్ని అంగీకరించినట్లు చెప్పారు. ప్రధాన నిందితుడు ఇదే తరహాలో మరో మిత్రుడి తో కల్సి తెల్ల కాగితాలపై ఐదు వందల రూపాయల నోటు ముద్రించి పలు మార్లు విక్రయిస్తూ పోలీసులకు చిక్కడంతో సత్తుపల్లి, వి.యం.బంజర,లక్ష్మీదేవి పేట పోలీస్ స్టేషన్లో ప్రధాన నిందితుడిపై కేసులు నమోదు అయినట్లు పేర్కొన్నారు. నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కబరిచిన ఏసిపి దేవేందర్ రెడ్డి, కేయూసి ఇన్స్పెక్టర్ రవి కుమార్, ఎస్.ఐ మాధవ్, హెడ్కానిస్టేబుల్ నర్సింగ్ రావు, కానిస్టేబుళ్ళు శ్యాంరాజు, సంజీవ్, సంపత్, హోంగార్డ్ రాజేందర్లను పోలీస్ కమిషనర్ అభినందించారు.

# కోటగుళ్లు శిల్ప సంపదను ప్రపంచానికి చాటి చెప్పేందుకే స్కెచ్చింగ్ టూర్

**చిత్రాల సేకరణ అనంతరం హైదరాబాద్ లో భారీ ఎగ్జిబిషన్ ఏర్పాటు**

**స్కెచ్చింగ్ లో పాల్గొన్న రెండు రాష్ట్రాలకు చెందిన 60 మంది చిత్రకారులు**

**టూర్చ్ సంస్థ అధ్యక్షులు అరవింద్ ఆర్య**

**కోటగుళ్లలో ఘనంగా జాతీయ పర్యాటక దినోత్సవం**

గణపురం జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: కాకతీయుల నిర్మించిన అద్భుత శిల్ప సంపద ఉన్న కోటగుళ్ల చరిత్రను ప్రపంచానికి చాటి చెప్పేందుకే జాతీయ పర్యాటక దినోత్సవం సందర్భంగా స్కెచ్చింగ్ టూర్ ఏర్పాటు చేసినట్లు టూర్చ్ సంస్థ అధ్యక్షులు అరవింద్ ఆర్య తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని కాకతీయుల అపురూప శిల్పకళ వైభవశాల గణపేశ్వరాలయ సముదాయం(కోటగుళ్ల)లో సేవా టూరిజం, టూర్చ్ సంస్థలు జాతీయ పర్యాటక దినోత్సవాన్ని సంయుక్తంగా నిర్వహించింది.మొదట ఆలయాల



ప్రాంగణంలో సంస్థల సభ్యులు, పర్యాటకులు హెరిటేజ్ వాక్ నిర్వహించారు. ఆలయాన్ని సందర్శించిన పర్యాటకులకు జాతీయ పర్యాటక దినోత్సవం ప్రాశస్త్యాన్ని వివరించారు.ఈ సందర్భంగా అరవింద్ మాట్లాడుతూ రెండు రాష్ట్రాల్లో నిష్ణాతులైన చిత్రకారులను ఆహ్వానించడం జరిగిందని వారి పెన్సిల్ తో వేసే చిత్రాలను సేకరించి త్వరలో హైదరాబాదులో ఎగ్జిబిషన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అనంతరం తెలంగాణ, ఆంధ్ర ప్రదేశ్ కు చెందిన రెండు తెలుగు రాష్ట్రాల నిపుణులైన 60 మంది చిత్రకారులతో వర్క్ షాప్



నిర్వహించారు. ఈ క్రమంలో గణపేశ్వరాలయం సముదాయం శిల్పాల చిత్రాలను చిత్రకారులు పెన్సిల్లతో వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము గీసిన ఈ ఆలయాల చిత్రాలకు ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రాచుర్యం కల్పించి వాటికి గొప్ప ఖ్యాతిని తేనున్నట్లు తెలిపారు. కాగా కాకతీయుల కోటగుళ్ల శిల్ప సంపద రామప్ప వలె అద్భుతంగా ఉందని ఈ ఆలయ సముదాయాన్ని సందర్శించిన వారికి మరువలేని మధురానుభూతి ఉంటుందన్నారు. తాము ఆలయాల శిల్పాలను చూసి పులకించిపోయా మని తెలిపారు. కార్యక్రమాన్ని సేవా టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ అధ్యక్షులు డాక్టర్ కుసుమ సూర్య కిరణ్,, పురావస్తు శాఖ ఏడి మల్లు నాయక్ లు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో సంస్థలకు చెందిన కట్ట శ్రీనివాస్, శేష బ్రహ్మం, కోటగుళ్ల గైడ్ తాళ్లపల్లి యుగంధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.





# గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తి

## కలెక్టర్ రాహుల్ శర్మ

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 25 మేజర్ న్యూస్: 76వ గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు పూర్తయినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని డా బిఆర్ అంబేద్కర్ క్రీడా ప్రాంగణంలో జాతీయ పతాక ఆవిష్కరణ ఉంటుందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై జిల్లా ప్రజలను ఉద్దేశించి ప్రసంగం, తదుపరి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థిని, విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు, ఉత్తమ సేవలందించిన జిల్లా అధికారులకు, సిబ్బందికి ప్రశంసా పత్రాలు అందజేయడం జరుగుతుందని అనంతరం ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ పరిశీలన, అసెట్స్ పంపిణీ ఉంటుందని కలెక్టర్ తెలిపారు. అన్ని శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది ఉదయం 8.30 గంటలకు క్రీడా మైదానానికి చేరుకోవాలని ఆయన సూచించారు. మినిట్ టూ మినిట్ కార్యక్రమం సజావుగా జరిగేలా అనౌన్స్ మెంట్ చేయాలని చెప్పారు. అథితులకు ఏర్పాటు చేయు సీటింగ్ లో సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు.

# పరకాల అభివృద్ధిపై ఏనాడు దృష్టి పెట్టని ధర్మారెడ్డి

**పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్**

**రేవూరిపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ధర్మారెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం**

పరకాల ,జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య: ఎంతో ప్రాముఖ్యం కలిగిన పర కాల నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయకుండా ఇసుక, మొరం దందాలు చేసి దోచుకుని, దాచుకున్న వ్యక్తి పరకాల మాజీ శాసనసభ్యుడు చల్లా ధర్మారెడ్డి అని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ అన్నారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా శనివారం పరకాల బస్టాండ్ కూడలిలో మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి దిష్టిబొమ్మతో శవయాత్ర నిర్వహించి దిష్టిబొమ్మ ను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా కొయ్యడ శ్రీనివాస్ మాట్లాడుతూ ఏనాడు పరకాల అభివృద్ధిపై దృష్టి పెట్టని ధర్మారెడ్డి తన సొంత కాంట్రాక్టుల కోసం ప్రతి గ్రామంలో ఇసుక, మొరం దందా నడిపారని విమర్శించారు. పరకాల



పట్టణంలో కనీసం మూడు దళిత కాలనీలను అభివృద్ధి చేయలేదని వాటికి సీసీ రోడ్లు, సైడ్ కాలువలు కూడా నిర్మించలేదని తెలిపారు. శిలాఫలకాల ధ్వంసం చేసే చరిత్ర ధర్మారెడ్డి దేనని అన్నారు. ఎంతో ప్రాముఖ్యత కలిగిన



పరకాల పట్టణాన్ని జిల్లాల పునర్విభజన సమయంలో పరకాలను జిల్లా కేంద్రం చేయకుండా, ప్రజల వినతులను ఏమాత్రం పట్టించుకోకుండా జిల్లాల పునర్విభజన చేసే సమయంలో విహారయాత్రకు వెళ్లిన వ్యక్తి చల్లా ధర్మారెడ్డి అని అన్నారు. గత పది ఏళ్ల పరిపాలనలో ఏ ఒక్క వ్యక్తికి డబుల్ బెడ్ రూమ్ ఇల్లు నిర్మించి ఇవ్వలేదని తెలిపారు. పరకాలను వ్యాపార, వాణిజ్య పరంగా దెబ్బతీసిందే ధర్మారెడ్డి అని అన్నారు. కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి,మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, కౌన్సిలర్లు పంచగిరి జయ్యమ్మ, బండి రాణి సదానందం, మార్క ఉమా



రఘుపతి, నల్లెళ్ల జ్యోతి అనిల్,పసుల లావణ్య రమేష్, మడికొండ సంపత్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ ఎంపీపీ ఒంటర్ రామ్మూర్తి, చందుపట్ల రాఘవరెడ్డి, చిన్నాల గోనాద్, దార్న వేణుగోపాల్, ఒంటెరు, శ్రవణ్, పబ్బ శ్రీనివాస్,మెరుగు శ్రీశైలం,దుబాసి వెంకట స్వామి, ఎండి జాఫర్ రిజివి,ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి,బుర్ర రాజమౌళి, పోరండ్ల వేణు,గడ్డం శివ,లక్కం వసంత శంకర్,దాసరి భిక్షపతి, మంద నాగరాజు,ఎండి అలీ,బండారి కృష్ణ,వెలదండి సురేష్,అల్లం రఘునారాయణ, నలబోల కృష్ణయ్య,ఇనుగాల రమేష్,పసుల విజయ,భద్రయ్య, కోమల,షఫీ,మచ్చ సుమన్,ఆలేటి రాజు,బొచ్చు బాబు,గోవిందా సురేష్,బొచ్చు రవి,గొట్టె రమేష్,ఉడుత సంపత్ కుంకుమేశ్వర అలయకమిటి చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు, ఎస్సి సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి,బూత్ కమిటీ సభ్యులు, వార్డ్ కమిటీ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## ప్రజాస్వామ్య విజయంలో ఓటర్లే కీలకం

### హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి

హనుమకొండ , జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య: ప్రజాస్వామ్య విజయంలో ఓటర్ల భాగస్వామ్యం కీలకం అని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఎ. వెంకట్ రెడ్డి అన్నారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో 15వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ముఖ్యోద్దేశం 18 ఏళ్లు నిండిన వారిని ఓటర్లుగా నమోదు చేయడం, ఎన్నికల్లో ఓటర్లు ఓటు వేసేవిధంగా కృషి చేస్తుందన్నారు. ప్రపంచంలో పెద్ద ప్రజాస్వామ్య దేశం మనదని, మరెక్కడా లేనంత మంది ఓటర్లు మన దేశంలో ఉన్నారని పేర్కొన్నారు. ఇంత పెద్ద ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికలు ప్రశాంతంగా జరుగుతున్నాయంటే ఓటర్లే అందుకు కారణమని అన్నారు. గ్రామీణ ప్రాంతం లో ఓటింగ్ శాతం అధికంగా నమోదవుతుందని, కానీ పట్టణ ప్రాంతంలో ఓటింగ్ శాతం తక్కువగా నమోదవుతుందన్నారు. ఓటర్లు తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎన్నికల్లో ఓటుహక్కు కలిగిన ఓటర్లు వినియోగించుకొనే విధంగా సమాజంలో చైతన్యం రావాలన్నారు. ఈ సందర్భంగా ఓటు హక్కు కలిగిన ఓటర్లుగా తాము తప్పనిసరిగా ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకుంటామని ప్రతిజ్ఞ చేశారు. అదేవిధంగా నూతనంగా ఓటు హక్కు వచ్చిన ఓటర్లు, సీనియర్ ఓటర్లను ఘనంగా సన్మానించారు. ఓటర్ల నమోదు, ఓటరు అవగాహన, తదితర కార్యక్రమాలను నిర్వహించిన వివిధ శాఖల అధికారులను శాలువాలు, జ్ఞాపికలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై. వి. గణేష్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు డాక్టర్ నారాయణ, రాథోడ్ రమేష్, డీటీవో శ్రీనివాస్ కుమార్, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాస్ రావు, రావు అమరేందర్ రెడ్డి, కుసుమ శ్యామ్ సుందర్, నాగవెల్లి రజినీకాంత్ ఎండీ నేహాల్, ప్రవీణ్ కుమార్, ఎస్డీ. ఫైజుల్లా, తదితరులు పాల్గొన్నారు.


### నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి

# పకడ్బందీ ఏర్పాట్లు

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

### నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై


### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 25 (మేజర్ న్యూస్): నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఐటిడిఏ పిఓ చిత్ర మిశ్రా, అదనపు కలెక్టర్లు సిహెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారం భించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవంలో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. నూతన రేషన్ కార్డులజారీని తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితాను ఏపిఓ, నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు. నాలుగు పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరోసారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, ప్రారంభోత్సవ కార్యక్రమానికి స్థానిక ప్రజా ప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు. నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, క్షేత్రస్థాయి విచారణ చేయాలని, ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి ఆదివారం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు. ప్రతి మండలంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవం కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ సంబంధిత అధికారులతో మాట్లాడుతూ, ప్రతి మండలంలో ప్రభుత్వ ఆదేశాల మేరకు పథకాలు అమలు తప్పనిసరిగా ప్రారంభం కావాలని అన్నారు. ఈ వీడియో సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# గణతంత్ర దినోత్సవం నుంచి 4 నూతన పథకాల ప్రారంభం




### రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి

### ప్రతి మండలంలో ఒక గ్రామంలో

### 4 పథకాల ప్రారంభ కార్యక్రమం నిర్వహించాలి

### ప్రారంభించు గ్రామాలలో ముందస్తుగా

### సీఎం సందేశం ప్రదర్శించాలి

### నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై

### వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సిఎస్

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య ): జనవరి 26 గణతంత్ర దినోత్సవ నుంచి 4 నూతన పథకాల అమలు ప్రారంభం చేయడం జరుగుతుందని రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి అన్నారు.శనివారం రాష్ట్ర ముఖ్య కార్యదర్శి శాంతి కుమారి నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్ల మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్థవంతంగా నిర్వహించినందుకు అధికారులకు ముందుగా అభినందనలు తెలిపారు. గణతంత్ర దినోత్సవం నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. ప్రతి మండలంలో 250 నుంచి 400 వరకు ఇండ్లు ఉన్న గ్రామాలను స్థానిక ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకుంటూ ఈ గ్రామాలను ఎంపిక చేయాలని అన్నారు. ప్రజా పాలన ప్రారంభించే గ్రామాల జాబితా, గ్రామాలలో 4 పథకాల లబ్ధిదారుల వివరాలను నిర్ణిత నమునాలలో పంపాలని కలెక్టర్లకు సిఎస్ తెలిపారు.జనవరి 26న ఎంపిక చేసిన గ్రామాలలో మధ్యాహ్నం ఒంటి గంటకు 4 పథకాలను అధికారికంగా ప్రారంభించాలని అన్నారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని, 4 పథకాలకు సంబంధించి సదురు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు.4 నూతన పథకాల లాంచింగ్ లో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో యాడ్ చేయాలని అన్నారు.నూతన రేషన్ కార్డుల జారీ ను తహసిల్దార్ బృందం, ఇందిరమ్మ ఇండ్ల జాబితాను ఎంపీడీవో బృందం, రైతు భరోసా జాబితా ను మండల వ్యవసాయ అధికారి బృందం, ఇందిరమ్మ రైతు భరోసా జాబితా ను ఏపిఓ నరేగా బృందం పరిశీలించి, ఆ జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పథకాలు పటిష్ట చర్యలు తీసుకోవాలని అన్నారు.నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం పండుగ వాతావరణం లో జరగాలని, 4 పథకాలకు సంబంధించి లబ్దిదారులు ప్రారంభ కార్యక్రమానికి వచ్చేలా చూడాలని, లబ్ధిదారుల వివరాలను గ్రామాలలో ప్రదర్శించాలని తెలిపారు. ప్రారంభ కార్యక్రమానికి ప్రతి గ్రామంలో మంచి ఆడియో వీడియో ఏర్పాట్లు చేయాలని, ముందస్తుగా ముఖ్యమంత్రి సందేశాన్ని ప్రతి గ్రామంలో




ప్రదర్శించాలని సీఎస్ అన్నారు.4 పథకాలకు సంబంధించిన మార్గదర్శకాలను ప్రజలకు మరో సారి వివరించాలని, ఎంపిక కాబడిన లబ్ధిదారులకు మంజూరు పత్రాలు జారీ చేయాలని, అనంతరం ప్రజా ప్రతినిధులు తమ సందేశాలు అందించాలని, లాంచ్ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులను, ప్రభుత్వ అడ్వైజర్లు, వివిధ కార్పొరేషన్ల చైర్మన్ లను ఆహ్వానించాలని సీఎస్ పేర్కొన్నారు.4 పథకాల లాంచింగ్ కోసం ఎంపిక చేసిన గ్రామాలలో నిర్వహించిన గ్రామసభలో వచ్చిన దరఖాస్తులను సంబంధిత అధికారులకు పంపి, నేడు క్షేత్రస్థాయి విచారణ చేయాలని , ఆ దరఖాస్తులలో అర్హులు ఉంటే పేర్లు నమోదు చేసి రేపటి లాంచింగ్ కార్యక్రమంలో పథకాలను సంబంధిత లబ్ధిదారులకు వర్తింపజేయాలని అన్నారు.ప్రతి మండలంలో 4 పథకాల లాంచింగ్ కోసం కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేయాలని, ఎక్కడ ఎటువంటి గందరగోళం జరిగేందుకు వీలు లేదని, ప్రభుత్వ పథకాలు అర్హులైన చివరి లబ్ధిదారుడు వరకు చేరుతాయనే విశ్వాసాన్ని ప్రజలలో కల్పించాలని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ మండల ప్రత్యేక అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నాలుగు సంక్షేమ పథకాలపై సమీక్ష నిర్వహించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్ టొప్పో, కె.వీరబ్రహ్మ చారి, మండల ప్రత్యేక

# నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలి

### రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి

భూపాలపల్లి సూర్య ప్రతినిధి జనవరి 25 మేజర్ న్యూస్:నూతన పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి అన్నారు. ప్రతి మండలంలో ఒక గ్రామంలో నాలుగు పథకాల ప్రారంభోత్సవ కార్యక్రమం చేపట్టాలని తెలిపారు.పండగ వాతావరణంలో ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలన్నారు.ప్రతి పథకం జాబితాలో అర్హులు మాత్రమే ఉండేలా పారదర్శకంగా ఉండాలని ఆదేశించారు. నూతన పథకాల ప్రారంభ ఏర్పాట్లపై శనివారం బిఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేసారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఐడిఓసి కార్యాలయం నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ గ్రామ, వార్డు సభలను సమర్ధవంతంగా నిర్వహించినందుకు అధికారులను అభినందించారు.






గణతంత్ర దినోత్సవం రోజు నుంచి ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఇండ్ల, నూతన రేషన్ కార్డుల జారీ పథకాలను లాంఛనంగా ప్రతి మండలంలో ఒక గ్రామంలో ప్రారంభించేందుకు ప్రభుత్వం నిర్ణయించినట్లు తెలిపారు. జనవరి 26న ఎంపిక చేసిన అన్ని గ్రామాల్లో మధ్యాహ్నం ఒంటి గంటకు నాలుగు పథకాలను అధికారికంగా ప్రారంభించాలని ఆదేశించారు. మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగాలని 4 పథకాలకు సంబంధించి సదరు గ్రామాల్లో అర్హులైన వారందరికీ లబ్ధి చేకూరేలా చూడాలని అన్నారు. నాలుగు నూతన పథకాల ప్రారంభోత్సవంలో అర్హులు మాత్రమే జాబితాలో ఉండేలా అప్రమత్తంగా ఉండాలని, గ్రామ సభలలో స్వీకరించిన నూతన దరఖాస్తులను సైతం పరిశీలించి అర్హులు ఉంటే రేపటి జాబితాలో చేర్చాలని అన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, డి.ఆర్.డి.ఓ.నరేష్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయ భాస్కర్, డిసిఎస్వో శ్రీనాధ్, డిపిఓ నారాయణ రావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా రక్షణ పోలీసుల బాధ్యత

### ఐటిడిఏ మూల మలుపుల వద్ద దిగబడిన భారీ వాహన

### ఎక్కడి అక్కడే నిలిచిపోయిన వాహనాలు

### స్తంభించిన రవాణా

### వెంటనే స్పందించి సహాయక చర్యలు చేపట్టి

### ట్రాఫిక్ క్లియర్ చేసిన ఎస్ఐ తాజుద్దీన్

ఏటూరు నాగారం.జనవరి 25మేజర్ న్యూస్ సూర్య : ప్రజా రక్షణ ధ్యేయంగా ప్రజా రక్షణ పోలీస్ ల బాధ్యత అంటూ నిత్యం పోలీస్ శాఖ పనిచేస్తుందని ఏటూరు నాగారం ఎస్ఐ తాజుద్దీన్ అన్నారు.ఏటూరు నాగారం ఐటీడీఏ మూలమలుపుల వద్ద శనివారం తెల్లవారుజామున భారీ వాహనం దిగబడింది. దీంతో ప్రధాన అర్థదారిపై వాహనాలు ఎక్కడికక్కడే నిలిచిపోయాయి. వెంటనే సమాచారం అందుకున్న ఏటూరు నాగారం ఎస్ఐ తాజాదిన్ స్పందించి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా జెసిబి సహాయంతో ట్రాఫిక్ క్లియర్ చేయించడం జరిగింది.163 వ జాతీయ ప్రధాన రహదారి భారీ వాహనాలు ఇసుక లారీలు నిత్యం ప్రయాణించడం ద్వారా ప్రధాన రహదారి పై పెద్దపెద్ద గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారుతున్నాయి. ఏటూర్ నాగారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ఇప్పటికీ నాలుగు సార్లు ప్రధాన రహదారిపై ఏర్పడ్డ గుంతలను స్వచ్ఛందంగా



ముందుకు వచ్చి ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా ఎస్సై తాజుద్దీన్ ఆధ్వర్యంలో గుంతలను పూడ్చడం జరిగింది. ప్రజా రక్షణే బాధ్యతగా పనిచేస్తున్న పోలీసుల సేవలను ప్రజలు కొనియాడుతూ అభినందిస్తున్నారు. పూర్తిస్థాయిలో పటిష్టంగా జాతీయ ప్రధాన రహదారి ఉండే విధంగా ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి ఇట్టి ఐటిడిఏ మూల మలుపుల వద్ద రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో పోలీసులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



## అనుమానాస్పదస్థితిలో ఒకరు మృతి

వెంకటాపురంనూగూరు జనవరి 25 సూర్య మేజర్ న్యూస్ : వెంకటాపురం మండలంలో విషాదం చోటు చేసుకుంది. ములుగు జిల్లా వెంకటాపురం మండలం బెస్తగూడెం గ్రామానికి చెందిన గుండారపు వెంకటేశ్వర్లు(55) అనే వ్యక్తి అటవీ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో మృతి చెందినట్లు శనివారం స్థానికులు పేర్కొన్నారు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరు కొని విచారణ చేపట్టారు. గత 3 రోజుల నుండి వెంకటేశ్వర్లు కనిపించకుండా పోయి శవమై తిరిగొచ్చాడంటూ కుటుంబ సభ్యులు రోదిస్తున్నారు.

# సామాన్యుడి చేతిలో వజ్రాయుధం ఓటు

### 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి

### కలశాల వైస్ ప్రిన్సిపాల్ కె.రాజేందర్ రెడ్డి

### ఎల్.బి కలశాలలో ఘనంగా జాతీయ ఓటరు దినోత్సవం




వరంగల్ జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కీలకమని,18 ఏళ్లు నిండిన ప్రతి వ్యక్తి ఓటరుగా నమోదు చేసుకోవడం వల్ల నచ్చిన నాయకుడిని ఎన్నుకోవడానికి అవకాశం ఉంటుందని లాల్ బహదూర్ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.రాజేందర్ రెడ్డి అన్నారు.ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఎన్ఎస్ఎస్ ఆద్వర్యంలో అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కలశాల వైస్ ప్రిన్సిపాల్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ ఓటు హక్కు వినియోగించుకోకపోతే ప్రజాస్వామ్యానికి చేటు చేసినట్లు అవుతుందని,అర్హులందరూ ఓటర్లుగా దరఖాస్తు చేసుకోవడమే గాక స్వచ్ఛందంగా ఓటు హక్కు వినియోగించుకునేలా కేంద్ర ఎన్నికల సంఘం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని తెలిపారు.ఇందులో భాగంగా ఏటా జనవరి 25న జాతీయ ఓటరు దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారని,అర్హులైన పౌరులందరూ ఓటు హక్కు వినియోగించుకోవాలని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా సరైన నాయకుడిని ఎన్నుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ డాక్టర్ ఏ రాఘవేందర్ రెడ్డి,హింగే రాజేశ్వర్ రావు, ఉమ్మగొని శ్రీనివాస్ గౌడ్, అధ్యాపకులు డాక్టర్ కె.రాణి, సోమరాతిమమత,కక్కెర్ల యాకయ్య,విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# పాలక వర్గానికి ఆత్మీయ వీడ్కోలు



## సహాయ సహకారాలు అందించిన ప్రజలకు కృతజ్ఞతలు
## పరకాల మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ

పరకాల, జనవరి 26, మేజర్ న్యూస్ సూర్య: పరకాల మున్సిపాలిటీ లో కౌన్సిలర్లకు ఆత్మీయ వీడ్కోలు సమావేశాన్ని నిర్వహించారు. నేటితో కౌన్సిలర్ల పదవీకాలం ముగిస్తున్న సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్





సోదా అనిత రామకృష్ణ ఆధ్వర్యంలో కౌన్సిలర్లను ఘనంగా సన్మానించారు. అనంతరం మున్సిపల్ చైర్ పర్సన్ మున్సిపాలటీ సిబ్బందికి నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్ పర్సన్ సోద అనిత రామకృష్ణ మాట్లాడారు. కార్యక్రమంలో పరకాల ఆర్డిఓ డాక్టర్ నారాయణ, మున్సిపల్ పాలక వర్గం, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ జాతర ఆదాయం రూ.3లక్షల యాభై ఐదు వేలు



## జాతర ఆదాయ వివరాలు,
## ఖర్చులు వెల్లడించిన ఛైర్మెన్ సాంబరెడ్డి

గీసుగొండ జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య): గీసుగొండలో నల్లరాతి గుట్టపై వెలిసిన శ్రీలక్ష్మీ నరసింహ స్వామి జాతర ఆదాయం రూ.మూడు లక్షల యాభై ఐదు వేల నలభై నాలుగు వచ్చినట్లు ఆలయ ఛైర్మెన్ ఏనుగుల సాంబ రెడ్డి తెలిపారు.55వేల రూపాయలు కొబ్బరికాయలు,లడ్డు ప్రసాదం ,సైకిల్ స్టాండ్ ద్వారా వచ్చాయని,3లక్షల ఒక వెయ్యి నలభై నాలుగు రూపాయలు భక్తులు ఇచ్చిన చందా రూపంలో వచ్చాయని తెలిపారు. శనివారం మండల కేంద్రంలోని వేణుగోపాల స్వామి ఆలయంలో గ్రామ పెద్దల సమక్షంలో ఆయన జాతర ఆదాయ వివరాలు వెల్లడించారు.కాగా జాతరకు ముందు అభివృద్ధి పనులకోసం దాతలు రూ.9లక్షల అరవై వేల నాలుగు వందల నలభై ఐదు రూపాయలు విరాళాల రూపంలో అందజేసినట్లు తెలిపారు.మొత్తం13 లక్షల తొంబై రెండు వేల పదేను వందల రూపాయలు జమ కాగా గుట్ట వద్ద పలు అభివృద్ధి పనులకోసం 11లక్షల యాభై నాలుగు వేల ఏడువందల ఇరవై రూపాయలు వినియోగించినట్లు ఛైర్మెన్ సాంబ రెడ్డి తెలిపారు.ఖర్చులు పోను రెండు లక్షల ముప్పై ఏడు వేల నాలుగు వందల ముప్పై రూపాయలు ఉన్నట్లు పేర్కొన్నారు.

జాతరలో జరిగిన అభివృద్ధి పనులు చూసి భక్తులు సంతోషం వ్యక్తం చేసినట్లు సాంబ రెడ్డి తెలిపారు.వచ్చే జతర నాటికి మరిన్ని అబివృద్ధి పనులు చేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు.కాగా పెద్ద ఎత్తున విరాళాలు అందచేసిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.కార్యక్రమంలో వైస్ చైర్మన్ చాడ సంజీవరెడ్డి,ప్రచార కార్యదర్శి బండారి నరేందర్,రామ కుమారస్వామి, ముల్క సత్యనారయణ పాల్గొన్నారు.



## ఏటూరునాగారం
## ఎస్.ఐ తాజోద్దీన్ కిరాక్ డ్యాన్స్

ఏటూరునాగారం. జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: ములుగు జిల్లా కేంద్రం లో రోడ్లు భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లా ఎస్పీ శబరిష్ ఆధ్వర్యంలో 3కె రన్ నిర్వహించారు. అనంతరం ఏటూరునాగారం ఎస్ ఐ తాజోద్దీన్ గుంటూరు కారం సినిమా లోని పాటకు విద్యార్థుల తో కలిసి కిరాక్ డాన్స్ చేయగా ఆ డాన్స్ వీడియో అన్ని గ్రూప్ లో వైరల్ అయింది.

## సీసీ కెమెరాల ఏర్పాటుకు
## ప్రతి ఒక్కరు సహకరించాలి

### ఎస్ఐ రేఖ అశోక్
### సీసీ కెమెరాల ఏర్పాటు మాధవ రావుపల్లి
### కాలనీ వాసుల ఆర్థిక చేయుత




గణపురం రూరల్ జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలో నేరాల నియంత్రణ కోసం ఏర్పాటు చేయనున్న సీసీ కెమెరాల కు అన్ని వర్గాలు ముందుకు వచ్చి సహకరించాలని గణపురం ఎస్ఐ రేఖ అశోక్ అన్నారు. మండలంలోని మాధవరావుపల్లి కాలనీవాసులు కమ్యూనిటీ పోలీసులో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు విషయమై గణపురం ఎస్ఐ గ్రామస్తులతో మాట్లాడి సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతను వివరించగా వారు ముందుకు వచ్చి కెమెరాల ఏర్పాటుకు కావలసిన రూ.లక్ష ఎస్ఐ రేఖ అశోక్ ఆధ్వర్యంలో శనివారం సీసీ కెమెరాల ను ఏర్పాటు చేసే టెక్నీషియన్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ బాధ్యతగా తమ గ్రామాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేందుకు ముందుకు రావాలని మాధవరావు పల్లి కాలనీవాసులను ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. సీసీ కెమెరాలు ఏర్పాటుకు రూ. లక్ష అందజేసిన మాధవరావు పల్లి కాలనీవాసులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

## గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ అధికారిగా ప్రశంస



ములుగు, సూర్యప్రతినిధి డిసెంబర్ 25 (మేజర్ న్యూస్): ఉత్తమ సహాయ ఎన్నికల ఓటర్ నమోదు అధికారిగా భారత ఎన్నికల సంఘం రాష్ట్ర స్థాయిలో రాష్ట్ర ఎన్నికల అధికారి గుర్తింపు దక్కించుకున్న ములుగు తాసిల్దార్ విజయభాస్కర్ గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా శనివారం ప్రశంస పత్రం అందుకున్నారు. శనివారం హైదరాబాదులో 15వ జాతీయ ఓటర్ దినోత్సవం పురస్కరించుకొని ఉత్తమ ఎన్నికల విధానాలను అనుసరణగా భాగంగా ములుగు తాసిల్దార్ ఈ గౌరవాన్ని పొందారు.



## ఓటు హక్కును ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలి

**తహసీల్దార్ నాగరాజు**




కాటారం, జనవరి 25, మేజర్ సూర్య న్యూస్: అర్హులైన ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని కాటారం తహసిల్దార్ నాగరాజు అన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం కాటారం మండల కేంద్రంలో విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ 18 సంవత్సరాలు పైబడిన వారంతా ఓటు హక్కు కలిగి ఉండాలన్నారు. ఓటు ద్వారా మంచి నాయకుని ఎన్నుకోవాలని సూచించారు. ఓటర్లు ఎట్టి పరిస్థితు ల్లో ప్రలోభాలకు లొంగద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో అడ్డూరి బాబు, ఎంపీ ఓ వీరస్వామి, డిప్యూటీ తాసిల్దార్ రామ్మోహన్ గౌడ్, ఆర్ ఐ వెంకన్న, పంచాయతి కార్యదర్శి షఫిర్ ఖాన్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు....

## పత్రికలు ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉండాలి

**సూర్య నూతన క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ అభినవ్**



కాటారం, జనవరి 25, మేజర్ సూర్య న్యూస్: ప్రజాస్వామ్యంలో పత్రికలు ప్రజా గొంతుకను బలంగా వినిపించాలని కాటారం ఎస్సై అభినవ్ అన్నారు. శనివారం సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను పోలీస్ స్టేషన్ లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్ఐ అభినవ్ మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు చేరవేస్తూ పరిష్కారాన్ని కృషి చేయాలని ఆ దిశగా సూర్య దినపత్రిక ముందుకు సాగాలని అన్నారు. శాంతి భద్రత పరిరక్షణలో పత్రికల పాత్ర కీలక మన్నారు. సూర్య దినపత్రిక వాస్తవ కథనాల ద్వారా ముందుకు వెళుతూ ఉన్నత స్థానానికి ఎదగాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ కాటారం ఆర్సి ఇన్చార్జ్ అరిగెల జనార్దన్ గౌడ్, మెట్రో ఉదయం రిపోర్టర్ బ్రహ్మాచారి, సూర్య రిపోర్టర్ లు గోనె సుధాకర్ రెడ్డి, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాస్వామ్యం ఓటు హక్కు వజ్రాయుధం

**తహసీల్దార్ కె రవి కుమార్**



మల్హర్, జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: పజాస్వామ్యంలో ఓటు వజ్రాయుధం లాంటిదని తహసీల్దార్ కె నరేష్ అన్నారు. శనివారం మండల కేంద్రమైన తాడిచర్ల లో జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు పై అవగాహన కల్పించేందుకు తహసీల్దార్ కార్యాలయం నుండి హనుమాన్ కూడలి వరకు విద్యార్థులతో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా స్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలంటే ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఓటరు నమోదు కార్యక్రమం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రతిభ చూపిన విద్యార్థులకు, ఓటరు నమోదు ప్రతిభ చూపిన బిఎల్ఓలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపిపి చింతలపల్లి మలహల్ రావు, ఎంపీడీవో శ్యాం సుందర్, ఎంఈవో లక్ష్మణ్ బాబు, ప్రదానోపా. ద్యాయులు, ఉపాధ్యాయులు, రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## చెల్పూర్ లో రంగోలిలతో జాతీయ ఓటర్ల దినోత్సవ వేడుకలు



గణపురం రూరల్, జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: మండలంలోని చెల్పూర్ గ్రామపంచాయతీ పరిధిలో శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకొని రంగోలి కార్యక్రమంతో పాటు ర్యాలీ నిర్వహించారు. చెల్పూర్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు రంగోలి పోటీలు నిర్వహించి బహుమతులను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ముక్కెర హేమంత్ గౌడ్, ఆర్ఐ రెహమత్, అశోక్,పంచాయతీరాజ్ సిబ్బంది, రెవెన్యూ సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశా కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల గొంతుక సూర్య దినపత్రిక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేము నూరి ప్రభాకర్ రెడ్డి



కాటారం, జనవరి 25, మేజర్ సూర్య న్యూస్: నిరంతర ప్రజల సమస్యలను వెలికితీస్తూ ప్రజల గొంతుకగా సూర్య దినపత్రిక గుర్తింపు పొందిందని కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమనూరి ప్రభాకర్ రెడ్డి అన్నారు. శనివారం ప్రభాకర్ రెడ్డి నివాసంలో సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా సూర్య దినపత్రిక ముందుకు సాగుతుందని, సమాజాన్ని చైతన్య పరిచే కథనాలను ఎన్నో ప్రచురిస్తూ, సూర్య దినపత్రిక పత్రిక రంగంలో ప్రముఖ భూమిక పోషిస్తుందని అన్నారు. నిజాన్ని నిర్భయంగా రాసే సూర్య విలేకరులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో సూర్య రిపోర్టర్ లు గోనె సుధాకర్ రెడ్డ, ఇంతియాజ్ తదితరులు పాల్గొన్నారు..

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తహసిల్దార్ నాగరాజు



కాటారం, జనవరి 25, మేజర్ సూర్య న్యూస్: మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయంలో తాహసిల్దార్ నాగరాజు సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్లను శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ నాగరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో సూర్య దినపత్రిక తనదైన ముద్ర వేసిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పనిచేస్తున్న ఏకైక పత్రిక సూర్య పత్రిక కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ కాటారం ఆర్సి ఇంచార్జ్ అరిగెల జనార్దన్ గౌడ్, సూర్య రిపోర్టర్ గోనే సుధాకర్ రెడ్డి, ఇంతియాజ్, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## స్థానిక సంస్థల ఎన్నికల కోసమే కాంగ్రెస్ డైవర్షన్ పాలిటిక్స్

**స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ కు గుణపాఠం తథ్యం**

**బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి**



మల్హర్, జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: స్థానిక సంస్థల ఎన్నికల కోసం కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన గ్రామ సభల పేరుతో ప్రజలను మభ్య పెట్టేందుకే డైవర్షన్ పాలిటిక్స్ చేస్తుందని మల్హర్రావు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవరెడ్డి శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. గ్రామ సభల పేరుతో ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో గెలుపు కోసం రైతులకు, రైతు కూలీలకు, మహిళలకు అనేక హామీలు ఇచ్చి ప్రజలను మోసం చేశారని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన రుణ మాఫీ హామీ పూర్తి స్థాయిలో చేయకుండా ప్రజాపాలన పేరుతో ధరఖాస్తులు స్వీకరించిన తర్వాత కూడా సంక్షేమ పథకాల అమలు కోసం మళ్లీ గ్రామ సభలు నిర్వహించి ధరఖాస్తుల ఇవ్వాలని ప్రజలను జిరాక్స్ సెంటర్ల చుట్టూ తిప్పుతూ ఆందోళనకు గురి చేస్తున్నారని విమర్శించారు. అర్హులైన రైతులకు పూర్తి స్థాయిలో రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, రైతు బరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలతో పాటు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే రైతులు, ప్రజల పక్షాన పెద్ద ఎత్తున పోరాటాలు చేస్తామని తెలిపారు.

# ఓటు హక్కు వజ్రాయుధం



## డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు

తాడ్వాయి జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య: ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు వజ్రాయుధం లాంటిదని డిప్యూటీ తాహసిల్దార్ సురేష్ బాబు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని సమ్మక్క సారలమ్మ ఆర్చి నుండి బస్టాండు కూడలి వరకు జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ఓటు హక్కు పై అవగాహన కల్పించేందుకు విద్యార్థులతో భారీ ర్యాలీ, మానవహారం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజాస్వామ్య వ్యవస్థ పదిలంగా ఉండాలంటే ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా ఓటుహక్కును వినియోగించుకోవాలని సూచించి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఓటరు నమోదు కార్యక్రమం పై నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో ప్రభుత్వ ఆశ్రమ గిరిజన బాలికల పాఠశాలకు చెందిన ప్రతిభ చూపిన విద్యార్థులకు, ఓటరు నమోదు ప్రతిభ చూపిన బిఎల్ఓలకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ రేగ కేశవరావు, ఎంపీ ఓ శ్రీధర్ రావు,ప్రదానోపాధ్యాయులు,రేవతి, ఆర్ఐ సాంబయ్య,రాజు,ఉపాధ్యాయులు, పంచాయతీ సెక్రటరీ రాజశేఖర్, బి ఎల్ వో లు, రుక్మిణి, జమున రాణి,రెవెన్యూ సిబ్బంది, విద్యార్థులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




## శాయంపేట(హ)లో వైభవంగా శ్రీగోదా రంగనాథ స్వామి కళ్యాణం



గీసుగొండ జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య)మండలంలోని శాయంపేట హవేలి గ్రామంలో శ్రీ ఆదిమహాలక్ష్మి సమేత పాంచాలరాయస్వామి దేవాలయంలో శ్రీగోదా రంగనాథ స్వామి కళ్యాణం అంగరంగ వైభవంగా గ్రామ ప్రజల ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెసరు దంపతులు సుధేష్ణదేవి - విజయ చందర్ రెడ్డి,పరకాల కాంటెస్ట్ ఎమ్మెల్యే డా.పగడాల కాళీప్రసాద్ రావ్ మాజీ ఉస్మానియా,తెలంగాణా లా డీన్ ప్రొఫెసర్ గాలి వినోద్ కుమార్,సర్వేయర్ గాలి సదయ్య కళ్యాణంలో పాల్గొని తిలకించారు.కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు చోక్కం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి కొంగర రవికుమార్, అసెంబ్లీ కన్వీనర్ ముల్క ప్రసాద్, జిల్లా కార్యదర్శి కూతురు రాజు, మోలుగురి శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జాన్ విక్రమ్, జిల్లా ఉపాధ్యక్షులు,పగడాల రాజకుమార్, జిల్లా అధికార ప్రతినిధి చల్లా సంబరాజు,ఎడకుల రాజిరెడ్డి, ఆకుల వెంకన్నా, మడిశెట్టి రాము, మాజీ బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అరకట్ల ప్రవీణ్ ,జిల్లా కార్యవర్గ సభ్యులు అల్లం కేదరి, బూత్ అధ్యక్షుడు అల్లం చిరంజీవి అల్లం కేదరి, వెలిషాజు నాగార్జున్, ఆలయ పూజారులు నాయకులు కార్యకర్తలు గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## సూర్య దినపత్రిక క్యాలెండర్ ఆవిష్కరించిన తాసిల్దార్ గిరిబాబు




వెంకటాపూర్(రామప్ప) జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య :మండల కేంద్రం లోని తాసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్ గిరి బాబు సూర్య దినపత్రిక నూతన క్యాలెండర్ లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ గిరిబాబు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలికి తీసి ప్రభుత్వానికి, అధికారులకు తెలియజేసి సమస్యల పరిష్కారానికి కృషి చేయడంలో సూర్య దినపత్రిక తనదైన ముద్ర వేసిందన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పని చేస్తున్న పత్రిక సూర్య పత్రిక అన్నారు.

## జాతీయ ఓటరు దినోత్సవ అవగాహన ర్యాలి




ములుగు రూరల్, జనవరి 25 ( మేజర్ న్యూస్ సూర్య) : జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని బండారుపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి జీవంతరావుపల్లి గ్రామంలో ఓటరు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటు హక్కు విలువను వివరిస్తూ నినాదాలు ఇచ్చారు. పాఠశాల ప్రిన్సిపల్ సింగారం దేవకి ర్యాలీని ఉద్దేశించి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని, 18సంవత్సరాలు నిండిన ప్రతీ పౌరుడు ఓటు హక్కు కోసం నమోదు చేసుకోవాలన్నారు. దేశ భవిష్యత్ ను ప్రభావితం చేసే ప్రతి ఎన్నికల్లో చురుకుగా పాల్గొని నిర్ణయాత్మక పాత్ర పోషించాలని సూచించారు. అలాగే ఉదయం పూట ప్రార్ధన సమయంలో విద్యార్థుల చేత జాతీయ ఓటరు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.



## జాబితాను రద్దు చేయాలి

### గ్రామసభలో వెల్లడించిన జాబితాలో ఎస్సీలకు అన్యాయం

### ఎంఆర్పిఎస్ - టిఎస్ మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు

మల్హార్, జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య:మండలంలోని పెద్దతూండ్ల గ్రామంలో శుక్రవారం గ్రామ సభలో వెల్లడించిన సంక్షేమ పథకాల లబ్ధిదారుల జాబితాను రద్దు చేయాలని ఎమ్మార్పీఎస్ టిఎస్ మల్హర్రావు మండల అధ్యక్షులు మంత్రి రాజబాబు శనివారం పెద్దతూండ్ల పంచాయతీ కార్యదర్శి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గ్రామ సభలో ఎస్సీ సమాజీక వర్గంలోని మాదిగలకు ఏ ఒక్కరికీ ఇందిరమ్మ ఇళ్లు, రైతు బరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల్లో చోటు లేకపోవడం కుల వివక్షగా భావిస్తున్నామని వారన్నారు. దళితులను ఓటు బ్యాంకుగా చూస్తూ ఏ పార్టీ అధికారంలోకి వచ్చిన మాదిగలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. పెద్దతూండ్ల గ్రామ సభలో వెల్లడించిన లబ్ధిదారుల జాబితాలో 90 శాతం భూస్వాములకు, అగ్రవర్ణాల వారికి చోటు కల్పించారని వెంటనే అట్టి జాబితాలో ఉన్న లబ్ధిదారుల జాబితాను రద్దు చేసి మాదిగలకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. వారి వెంట ఎమ్మార్పీఎస్ టిఎస్ నాయకులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ చిల్లర వేషాలు మానుకోవాలి

### ములుగు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేగ కళ్యాణి



తాడ్వాయి జనవరి 25మేజర్ న్యూస్ సూర్య: బీఆర్ఎస్ పార్టీ చిల్లర వేషాలు మానుకోవాలని ములుగు జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు రేగ కళ్యాణి అన్నారు. శనివారం విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ ప్రజా పాలనలో నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందజేయాలని ఉద్దేశంతో గ్రామసభలు నిర్వహిస్తుంటే బి ఆర్ఎస్ పార్టీ నాయకులు గ్రామ సభల్లో చిల్లర వేషాలు వేస్తూ లబ్ధిదారులను తప్పుదోవ పట్టిస్తూ రసభాస చేస్తున్నారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీ మాజీ జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి శుక్రవారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఇష్టం వచ్చిన రీతిలో మాట్లాడుతూ ప్రభుత్వం పై, మంత్రి సీతక్క పై అసత్య ఆరోపణలు చేస్తూ లబ్ధి పొందాలని చూస్తుందని, ప్రజలు గత ఎన్నికల్లో బుద్ధి చెప్పినా కూడా కావాలని అక్కసు తో గ్రామసభల్లో ప్రభుత్వం వైఫల్యం చెందిందంటూ అసత్య ప్రచారం చేస్తుందని అన్నారు.రాష్ట్ర మంత్రి, ఆదివాసి ముద్దుబిడ్డ పేద ప్రజల అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తున్న మంత్రి సీతక్కను సోయిలేని మంత్రి అనడం పట్ల తీవ్రంగా ఖండిస్తున్నట్లు తెలిపారు. గత పది సంవత్సరాలలో ములుగు జిల్లాలో మీరు చేసిన అభివృద్ధి శూన్యమని ప్రజలు గమనించి సీతక్కను గెలిపించడం జరిగిందని అది మర్చిపోయి ఇష్టం వచ్చినట్లు మాట్లాడటం సరికాదు అన్నారు. దొరలు పెత్తందారులకు ఊడిగం చేసింది మీరు కాదా అని, ప్రజల సమక్షంలో ప్రజల కోసం పనిచేస్తున్న మంత్రి సీతక్క పై అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునే లేదని ఇప్పటికైనా అలాంటి అసత్యపు ఆరోపణలు మానుకోవాలని అన్నారు.

## ఇందిరమ్మ పేరు ఉంటే ఇంటిఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలి

### భారతీయ జనతాపార్టీ




డోర్నకల్ జనవరి 25: మేజర్ న్యూస్ (సూర్య)ఇందిరమ్మ పేరు పెడితే కేంద్ర ప్రభుత్వం ఒక్క ఇల్లు కూడా ఇవ్వదని ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెడితేనే నిధులు ఇస్తామని కేంద్రమంత్రి బండి.సంజయ్ వ్యాఖ్యలకు మద్దతుగా డోర్నకల్ బిజెపి మండల పార్టీ ఎంపిడివో గారికి వినతిపత్రం అందజేశారు.ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపుల్లో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ కమిటీల పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇష్టారాజ్యంగా వారికి నచ్చిన వారికి ఇండ్లను కేటాయించడం జరుగుతుందని ఈ ఇండ్ల కేటాయింపులు ప్రధానమంత్రి ఆవాస్ యోజన పథకం ద్వారా భారతీయ జనతా పార్టీ నేతృత్వంలో ఎన్డీయే ప్రభుత్వం వాటానే అధికంగా ఉన్నదని జిల్లా అధ్యక్షులు ఎలమంచిలి.వెంకటేశ్వరరావు కోరడం జరిగింది.మండలంలోని ప్రతి గ్రామంలో ఇండ్ల కేటాయింపుకు సంబంధించి భారతీయ జనతా పార్టీ నాయకుల విజ్ఞప్తిని పరిశీలనలోనికి తీసుకోవాలని డిమాండ్ చేశారు లేనిపక్షంలో ఇందిరమ్మ ఇండ్ల ఖర్చు రాష్ట్ర ప్రభుత్వమే భరించాలని ఇందిరమ్మ పేరు బదులుగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేరు పెట్టాలని విజ్ఞప్తి చేశారు.

### మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా



శాయంపేట, జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన పింగళి రాజిరెడ్డి మృతి చెందిన విషయం తెలుసుకొని శనివారం పరకాల నియోజకవర్గం మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి సందర్శించి మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు తన ప్రకాడ సానుభూతిని తెలియజేశారు. అనంతరం జరిగిన అంతిమయాత్రలో పాల్గొన్నారు. ఆయన వెంట పత్తిపాక గ్రామ మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రేపు కొడవటంచ నరసింహ స్వామి జాతర వేలం పాటలు



రేగొండ,జనవరి 25,మేజర్ న్యూస్ (సూర్య):మండలంలోని కొడవటంచ గ్రామంలో సుప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన లక్ష్మి నరసింహ స్వామి దేవస్థానము నందు ఈ నెల 27వ తేదిన 2025 బ్రహ్మోత్సవాల వేలం పాటలు జరుగునని ఆలయ కార్యనిర్వహణ అధికారి మహేష్ ఒక ప్రకటనలో తెలిపారు. వివరాల ప్రకారం.. 27వ తేది సోమవారం రోజున ఉదయం 11గంటలకు ఆలయం నందు 2025 బ్రహ్మోత్సవముల(జాతర)కు సంబందించిన వేలములు అగు కొబ్బరికాయలు, పూజా సామాగ్రి, కొబ్బరిముక్కలు ప్రోగు చేసుకోను హక్కు, లడ్డు, పులిహోర అమ్ముకోను హక్కు మొదలైన హక్కులకు సంబంధించిన సీల్డ్ కామ్ బహిరంగ వేలములు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆసక్తి గల టెండర్ దారులు, గ్రామ ప్రజలు ఇట్టి వేలంపాటలో పాల్గొనాలన్నారు.

# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి మూలస్తంభం






ఇనుగుర్తి, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ప్రతి ఏటా జనవరి 25న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధికారికంగా జరుపుకుంటుంటారు.1950లో భారత ఎన్నికల సంఘం స్థాపించిన రోజును గుర్తు చేసుకుంటూ కేంద్రం ప్రతి ఏటా వేడుకలు నిర్వహిస్తోంది.ఎన్నికల్లో ఓటర్లను భాగస్వామ్యం చేసేందుకు,ఓటింగ్ శాతం పెంచేందుకు,ఓటింగ్ ప్రాముఖ్యత తెలియజేసేందుకు 2011 నుంచి ఈ దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.దేశ భవిష్యత్తు యువతపై ఆధారపడి ఉన్న నేపథ్యంలో వారిని ఓటింగ్ వైపు ప్రోత్సహించేలా పలు కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఈ ఏడాది "ఓటును మించింది ఏమీ లేదు.. నేను కచ్చితంగా ఓటు వేస్తాను.." అనే అంశంతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని నిర్వహిస్తున్నారు.అందులో భాగంగా శనివారం ఇనుగుర్తి మండల కేంద్రంలో డిప్యూటీ తాహశీల్దార్ ఆకుల రవి మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల మరియు సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థులతో భారీ ర్యాలీ నిర్వహించి,మండల కేంద్రంలోని పెద్ద బస్టాండ్ వద్ద ఓటర్ ప్రతిజ్ఞ చేసి ఓటు హక్కు యొక్క ప్రాముఖ్యతను తెలియజేశారు.అనంతరం డిప్యూటీ తాహశీల్దార్ ఆకుల రవి మాట్లాడుతూ ఓటింగ్ నమోదు శాతాన్ని పెంచడానికి 18 సంవత్సరాలు నిండిన యువతి,యువకులు తమ ఓటు హక్కును నమోదు చేసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల విద్యాశాఖ అధికారి జంగా రూపా రాణి, సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల ప్రిన్సిపల్ జయ,రెవెన్యూ ఇన్స్పెక్టర్ నరసింహారావు,జూనియర్ అసిస్టెంట్లు,రికార్డు అసిస్టెంట్లు,ఉపాధ్యాయులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ 100 సంవత్సరాల ప్రారంభోత్సవాలను విజయవంతం చేయాలి



### జిల్లా కార్యదర్శి బిక్షపతి

శాయంపేట, జనవరి 24, మేజర్ న్యూస్ సూర్య : ఈ నెల 29 న హనుమకొండ జిల్లా హరిత హెూటల్ లో జరిగే సిపిఐ 100 సంవత్సరాల ప్రారంభ ఉత్సవాలను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కర్రె బిక్షపతి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా శనివారం కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భారత కమ్యూనిస్టు పార్టీ ( సిపిఐ ) 1925 డిసెంబర్ 26న ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని కాన్పూర్ లో ఆవిర్భవించిందని, భారత దేశ స్వాతంత్ర పోరాటంలో సిపిఐ పార్టీ కార్యకర్తలు, నాయకులు వేలాదిమంది బలిదానాలు చేశారన్నారు. కమ్యూనిస్టు కార్యకర్తలపై ఎన్నో కేసులు పెట్టి తీవ్ర చిత్రహింసలకు గురిచేసినా ఎన్నో సంవత్సరాలుగా పార్టీ బ్రతికే ఉందని అన్నారు. ఆనాడు సిపిఐ పార్టీ స్వాతంత్రం వచ్చే వరకు పోరాడుతూ తమ సత్తా చాటుకున్నారని అన్నారు. దున్నేవాడిదే భూమి అని భూ పోరాటాలు నడిపి దేశవ్యాప్తంగా లక్షల ఎకరాలు పంచిన చరిత్ర సిపిఐ పార్టీకి ఉందని తెలిపారు. పేదలకు పక్కా ఇండ్ల కోసం రాజులేని ప్రజా ఉద్యమాలు చేపట్టి పేదలకు దక్కింతవరకు ఉద్యమించిందని అన్నారు. తెలంగాణ నిజామా అరాచకాలను, ఆకృత్యాలను వ్యతిరేకించి దురద గడీల పాలన, వ్యవస్థ అంతం కోసం తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం నడిపి 4500 మంది కమ్యూనిస్టులు రక్త తరుపున చేసిన చరిత్ర, మూడువేల గ్రామాలకు విముక్తి కల్పించి 10 లక్షల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కూడా సిపిఐ పార్టీకి దక్కుతుందని తెలిపారు. సిపిఐ పోరాట వీరగాథ చరిత్రలో లోకించ బడిందని, నేటి తరానికి అందించుట కోసం పాఠ్యాంశాలలో చేర్చాలని కోరారు. మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనలో సిపిఐ పార్టీ ప్రజా ఉద్యమాలలో అగ్రగామి గా నిలిచిందన్నారు. సిపిఐ పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా హనుమకొండ హరిత హెూటల్ లో జరిగే ఉత్సవాలను ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ జిల్లా సహాయ కార్యదర్శి తోట బిక్షపతి, శాయంపేట మండల కార్యదర్శి బత్తిని సదానందం గౌడ్, మండల సహాయ కార్యదర్శి గారి అశోక్, కార్యవర్గ సభ్యులు ఎండి అంకుశావళి, వొల్లాల రమేష్, పుట్ట కళావతి, భోగి రమాదేవి, కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేసిన రోటరీ క్లబ్




నర్సంపేట, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య):నర్సంపేట డివిజన్ రోటరీ క్లబ్ అధ్యక్షుడు యుగంధర్ ఆధ్వర్యంలో ఆదివారం రోజున గోపి కృష్ణ ఆగ్రో ఇండస్ట్రీస్ నందు రోటరీక్లబ్ డిస్ట్రిక్ గవర్నర్,శరత్ చంద్ర చౌదరి మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు. ఈ సంధర్బంగా మాట్లాడుతు ఇంటికి వెలుగు మహిళలు,మహిళలు ఆర్థికంగా అభివృద్ధి వృద్ధి చెందితే కుటుంబం కూడా అభివృద్ధి చెందుతుంది అని నమ్మకం తో మహిళలకు కుట్టు మిషన్ లు ఇవ్వడం జరిగింది.ముందు ముందు కూడా ఇలాంటి కార్యక్రమాల ద్వారా మహిళలకు సహాయ సహకారాలు అందిస్తాము అని తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ తోట వైద్యానాద్, సెక్రటరీ అకినేపల్లి రాజశేఖర్, జిల్లా రోటరీ క్లబ్ సభ్యులు మోతే జెపాల్ రెడ్డి, దేవనూరి అంజయ్య, బాదం రంజిత్, ఇరుకు కోటేశ్వర్ రావు, సైప సురేష్, సురేందర్ ,శివన్న,సురేష్, సుమన్, నామాల సత్య నారాయణ, ప్రణయ్, శ్రీరామ కిరణ్, తక్కలపెల్లి శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# 18 సంవత్సరాల నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలి





శాయంపేట,జనవరి 25,మేజర్ న్యూస్ సూర్య : 18 సంవత్సరాల నుండి యువతీ యువకులు తప్పకుండా ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసిల్దార్ కాల్వల తహసిల్దార్ పిలుపునిచ్చారు. శనివారం మండల కేంద్రంలో మహాత్మ జ్యోతిబాపూలే, సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాల విద్యార్థినీ,విద్యార్థులచే 15వ జాతీయ ఓటరు దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. అనంతరం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్లో అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులతో ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కాల్వల సత్యనారాయణ మాట్లాడుతూ 18 సంవత్సరాల యువతీ యువకులు ఓటరుగా ఓటరు నమోదు కేంద్రాల వద్ద నమోదు చేసుకుని తమ ఓటు హక్కును100 శాతం వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు వినియోగంలో తమ తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, ఆర్ ఐ రమేష్ కన్నా, అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, గ్రామ కార్యదర్శులు, విద్యార్థిని,విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# బాల్యంలోనే విద్యార్థులు మేథోశక్తి పొంది ఉండాలి

**- తొర్రుర్ ఆర్డీవో జి.గణేష్**

**- ఓటరు దినోత్సవం సందర్భంగా వ్యాసరచన, క్విజ్**

**- విజేతలకు బహుమతుల అందజేత**



మరిపెడ,జనవరి 25,మేజర్ న్యూస్(సూర్య):పోటీ పరీక్షలతోనే విద్యార్థుల్లో ఉన్న సృజనాత్మకత వెలికి వస్తుందని,బాల్యం నుంచే విద్యార్థులు తమ మేథోశక్తికి పదును పెట్టాలని తొర్రుర్ ఆర్డీవో జి.గణేష్ అన్నారు. శనివారం జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ ఎంఈవో అనితా దేవి నేతృత్వంలో మరిపెడ ఆడిటోరియంలో నిర్వహించిన వ్యాసరచన, వక్తృత్వ పోటీలకు ఆర్డీవో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. డోర్నకల్ నియోజకవర్గ పరిధిలో (7 మండలాలు)ఇండోర్ స్టేడియం,మరిపెడలో జరిగిన పోటీల్లో సుమారు 60 మంది విద్యార్థులు 7 మండలాల నుండి పాల్గొన్నారు. అనంతరం వ్యాసరచనలో ప్రభుత్వ పాఠశాలల కేటగిరిలో ప్రథమ జడ్పీహెచ్ఎస్ రాజోలు, కురవి మండలం,జి.రిషిత, కేజీబీవీ మరిపెడ.. రెసిడెన్సియల్ కేటగిరిలో ప్రథమ బి.లక్ష్మి ప్రసన్న, మైనారిటీ రెసిడెన్సియల్ స్కూల్ డోర్నకల్..ద్వితీయ పి.హర్ష వర్ధన్,సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ మరిపెడ, ప్రైవేట్ స్కూల్ విభాగంలో ఎస్.నమృత శ్రీ, సెయింట్ ఆగ్నెస్ స్కూల్, డోర్నకల్ అదే విధంగా ఉపన్యాస పోటీలలో ప్రభుత్వ విభాగంలో ప్రథమ స్థానం కే.వేదవ్యాస్, జడ్పీహెచ్ఎస్ మోదుగుల గూడెం,కురవి..ద్వితీయ ఎన్ స్వరూప,మోడల్ స్కూల్,మరిపెడ... రెసిడెన్షియల్ విభాగంలో ప్రథమ షేక్ సమ్రీన్ మైనారిటీ స్కూల్,డోర్నకల్,..ద్వితీయ స్థానం డి.వరుణ్,సోషల్ వెల్ఫేర్ స్కూల్, మరిపెడ...ప్రైవేట్ విభాగంలో ప్రథమ స్థానం బి.నిత్య, గ్లోబల్ కేరళ మోడల్ స్కూల్, మరిపెడ ద్వితీయ స్థానం టి.వైష్ణవి,సెయింట్ ఆగస్టీన్, మరిపెడ విజేతలుగా నిలవగా వారికి ఆర్డీవో జి. గణేష్,తహసీల్దార్ డి.సైదులు బహుమతి, సర్టిఫికెట్ ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి న్యాయ నిర్ణేతలుగా శ్రీశైలం, రామ్మోహన్,శాంసన్ తదితర ఉపాధ్యాయులు, సంధానకర్తలుగా మరిపెడ మండల సీఆర్పీలు వ్యవహరించారు.సరాల యువతీ యువకులు ఓటరుగా ఓటరు నమోదు కేంద్రాల వద్ద నమోదు చేసుకుని తమ ఓటు హక్కును100 శాతం వినియోగించుకోవాలని అన్నారు. ఓటు హక్కు వినియోగంలో తమ తల్లిదండ్రులను కూడా భాగస్వాములను చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫణి చంద్ర, ఆర్ ఐ రమేష్ కన్నా, అధికారులు, ఉపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు, గ్రామ కార్యదర్శులు, విద్యార్థిని,విద్యార్థులు , తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు కీలకం

**- ఓటు వజ్రాయుధంలాంటిది**

**- 18ఏళ్లు నిండినవారు ఓటు నమోదు చేసుకోవాలి**

**- తొర్రుర్ ఆర్డీవో జి.గణేష్**



మరిపెడ,జనవరి 25,మేజర్ న్యూస్(సూర్య):ప్రజాస్వామ్యంలో ఓటు అత్యంత కీలకమని, అర్హులైన ప్రజాప్రతినిధులను ఎన్నుకోవటం,సామర్థ్యం కలిగిన ప్రభుత్వాలని నెలకొల్పడం వంటివి ఓటు ద్వారానే సాధ్యపడతాయని తొర్రురు ఆర్డీవో జి.గణేష్ అన్నారు. శనివారం 15వ జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకుని మరిపెడ తహసీల్దార్ డి.సైదులు ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ,మానవహారం, ముగ్గుల పోటీలు,కొత్త ఓటరు కార్డుల అందజేత,సీనియర్ ఓటర్ను సత్కారం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తొర్రుర్ ఆర్డీవో ముఖ్యఅతిథిగా హాజరై ర్యాలీ జెండా ఊపి ప్రారంభించి,అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విజేతలు బహుమతులు అందించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ భారత దేశం అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమని,బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం లో అత్యంత కీలకమైన పాత్ర ఓటుదే అన్నారు. 18ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరూ విధిగా ఓటరు నమోదు చేసుకోవాలని,అంతే కాకుండా దేశ పాలన భాగస్వాములు కావటానికి ఓటు వేయాలని సూచించారు. ఓటు విలువను నిరక్షరాస్యులైన తల్లిదండ్రులకు వివరించాలన్నారు. అనంతరం ముగ్గుల పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందించి, పాల్గొన్న విద్యార్తులకు ప్రశంసా పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈవో అనితా దేవి,మరిపెడ ఆర్ఐ శరత్,సీతారాంపురం పాఠశాల హెడ్ మాస్టర్,మహేష్ గౌడ్, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందం తో తనిఖీలు







మహబూబాబాద్ జిల్లా, ప్రతినిధి, జనవరి 25,మేజర్ న్యూస్ (సూర్య ): మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని ముఖ్య కూడలిలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందం తో తనిఖీ లు నిర్వహించారు. 26 జనవరి గణతంత్ర దినోత్సవం సందర్బంగా మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ఎలాంటి అవాంఛనియ సంఘటనలు జరుగకుండ మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుదీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు మహబూబాబాద్ టౌన్ సీఐ దేవేందర్ ఆధ్వర్యంలో బాంబు స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ బృందం తో ముఖ్య కూడలిలో తనిఖీలు చేపట్టారు. రైల్వేస్టేషన్, బస్సు స్టేషన్స్, మరియు ముఖ్య కుడలల్లో పోలీస్ మరియు బీడీ టీం సభ్యులు తనిఖీలు నిర్వహించారు.

## ఉత్తమ బి యల్ ఓ అవార్డ్ అందుకున్న

**- అంగన్వాడీ టీచర్ ప్రొద్దుటూరి పద్మ**



దంతాలపల్లి జనవరి25(సూర్య మేజర్ న్యూస్):మండలం వేములపల్లి గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ ప్రొద్దుటూరి పద్మ గత పద్దెనిమిది సంత్సరాలుగా ఓటరు నమోదు కార్యక్రమంలో చురుకుగా పనిచేస్తూ ఉత్తమ సేవలు అందిస్తున్నందుకు గాను జిల్లా ఉత్తమ బూత్ లెవల్ ఆఫీసర్(బి ఎల్ ఓ) అవార్డును పదిహేనోవ ఓటర్ దినోత్సవం సందర్భంగా మహబూబాబాద్ జిల్లా ఎలక్షన్ సూపరడెంట్ మదన్ గోపాల్ చేతుల మీదుగా ఉత్తమ బి ఎల్ ఓ అవార్డు అందుకున్నారు,ఈ సందర్భంగా పద్మ మాట్లాడుతూ నా సేవలను గుర్తించి ఈ అవార్డును జిల్లా అధికారులు నాకు అందించినందుకు ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.ఇంకా నా సేవాలను ప్రజలకు మెరుగుగా అందించడానికి కృషి చేస్తానని అన్నారు,ఈ అవార్డు అందించిన జిల్లాకలెక్టర్,మరియు ఎన్నికల అధికారి మరియు మండల జిల్లా అధికారులకు ధన్యవాదాలు తెలియజేసారు

## గడ్డి మందు తాగి చికిత్స పొందుతూ వివాహిత మృతి



ఇనుగుర్తి, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని రూప్లా తండాకు చెందిన లూనావత్ వెన్నెల (24) చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి 11 గంటలకు మృతి చెందారు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 2వ తారీఖున కొన్ని వ్యక్తిగత కారణాల వల్ల గడ్డి మందు తాగగా విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఆమెను హన్మకొండలోని శ్రీ చక్ర ఆసుపత్రికి తరలించగా అక్కడ 20 రోజులకు పైగా చికిత్స పొందుతూ శుక్రవారం మృతి చెందినట్లు తెలిపారు.మృతురాలికి భర్త నరేష్, కుమారుడు రిషి,కుమార్తె రిషిక కలరు

## రోడ్డు భద్రతా నియమాలను అందరూ పాటించాలి

### సిఐ రంజిత్ రావు



శాయంపేట, జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య : రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మండల కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ( బాలికల) పాఠశాలలో స్థానిక సీఐ రంజిత్ రావు ఆధ్వర్యంలో శనివారం రోడ్డు భద్రత అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థినిలతో మాట్లాడుతూ రోడ్డు భద్రత నియమాలను పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని, ద్విచక్ర వాహనం నడిపే వాహనదారుడు హెల్మెట్ ధరించి వాహనం నడపాలని, వాహనానికి సంబంధించిన అన్ని పత్రాలను దగ్గర ఉంచుకోవాలని మీయొక్క తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు . హెల్మెట్ ధరించి వాహనాలు నడిపితే ప్రాణాపాయం బారి నుండి 90 శాతం రక్షించుకోవచ్చని, హెల్మెట్ ధరించడం అలవాటు చేసుకునే విధంగా మీ తల్లిదండ్రుల కనీస బాధ్యతగా వారు భావించాలని సూచించారు. ప్రమాదాల నివారణ కోసం తనిఖీలు నిర్వహిస్తున్న, నిబంధనల మేరకు జరిమానాలు విధించడం వంటివి చేస్తున్నప్పటికీ, ఎవరికివారు విధిగా నిబంధనలు పాటించినప్పుడే ప్రమాదాల నుండి రక్షణ కల్పించుకోవచ్చని అన్నారు. హెల్మెట్ ధరించడం సురక్షితమని ప్రతి ఒక్కరు గ్రహించినప్పుడే ప్రమాదాల నుండి బయటపడతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సై జక్కుల పరమేష్, ఉపాధ్యాయులు, పోలీసు సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.

## కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము.



హసన్పర్తి, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య).కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో శనివారం ఉచిత వైద్య శిబిరం ను నిర్వహించారు. కంటి పరీక్షలు, రక్త పరీక్షలు, ఈ సి జి టెస్టులు లు చెయ్యడం జరిగింది. కిట్స్ వాకర్స్, శరత్ ఐ హాస్పిటల్, మెడికవర్ హాస్పిటల్ కలిసి కిట్స్ వాకర్స్ అధ్యక్షులు నాగమళ్ళ సుధీర్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా సుధీర్ మాట్లాడుతూ.. కిట్స్ వాకర్స్ ఆధ్వర్యంలో ముందు ముందు చాలా కార్యక్రమాలు జరుగుతావి అని అన్నారు. ప్రజలు సద్వినియోగం చేసుకోగలరు. అని మనవి చేసారు. ఈ కార్యక్రమం లో అధ్యక్షులు నాగమళ్ళ సుధీర్ గౌరవ అధ్యక్షులు పావుశెట్టి శ్రీధర్, కార్యదర్శి విజయమోహన్, మాజీ అధ్యక్షులు పుల్ల దుర్గారామ్, బొక్క కుమార్, కీర్తి సూరయ్య, చంద్రశేఖర్, దుబాల భాస్కర్, వి. శ్రీకాంత్, ఏ.రమేష్, డీ.బిక్షపతి చంద్రకర్ రెడ్డి, కే.రవి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఏకరూప క్రీడాదుస్తుల వితరణ





చెన్నారావుపేట,జనవరి25, మేజర్ న్యూస్ (సూర్య):చెన్నారావుపేట మండలం లింగాపురం గ్రామానికి చెందిన కార్తికేయ ఇండస్ట్రీస్ యజమానులు విభూతి శివకుమార్ మరియు విభూతి సోమశేఖర్ తమకు బాల్యంలో చదువు అందించిన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లింగాపురంలో ప్రస్తుతం చదువుకుంటున్న విద్యార్థులకు ఒక జత ఏకరూప క్రీడా దుస్తులు ( స్పోర్ట్స్ యూనిఫాం ), ఒక జత బూట్లు మరియు నోట్ బుక్స్ ఉచితంగా అందజేశారు. పాఠశాల ఆవరణలో శనివారం నాడు పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు శ్రీమతి జయశ్రీ అధ్యక్షతన,దాదాపుగా 45 వేల రూపాయల విలువ కలిగిన వస్తువులను రోటరీ క్లబ్ ఇంటర్నేషనల్ తరపున వారు విద్యార్థులకు ఈ సంవత్సరపు గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా అందజేశారు. ఈ సందర్భముగా శివకుమార్ మాట్లాడుతూ మీము చదువుకున్న పాఠశాల కి ఎదైనా చెయ్యాలి ఆలోచన తో ప్రైవేటు స్కూల్స్ మాదిరిగా మా ప్రభుత్వ పాఠశాల పిల్లలు ఉండాలని స్పోర్ట్స్ డ్రెస్ షూస్ అందించడం జరిగింది అన్నారు.ఈ సంవత్సరం రిపబ్లిక్ డే రోజు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు కార్పొరేట్ పాఠశాలల మాదిరి స్పోర్ట్స్ యూనిఫాంలో కనిపించబోతున్నారని సమావేశానికి హాజరైన గ్రామస్తులు సంతోషం వెలిబుచ్చారు. ఇట్టి సమావేశానికి రోటరీ క్లబ్ జిల్లా గవర్నర్ శ్రీ శరత్ చౌదరి కాట్రగడ్డ , అసిస్టెంట్ గవర్నర్ గార్లపాటి శ్రీనివాస్ , తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి శ్రీ తోట వైద్యనాథ్ , నర్సంపేట రోటరీ క్లబ్ అధ్యక్షులు యుగేందర్ , తప్పేట రమేష్ పాల్గొన్నారు .

# చర్లపల్లి గ్రామంలో ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం







నడి కూడ జనవరి 25 మేజర్ న్యూస్:జాతీయ ఓటర్ల దినోత్సవం పురస్కరించుకొని శనివారం నడికుడ మండలం చర్లపల్లి గ్రామంలోని ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్ ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల ర్యాలీని ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నడికుడ మండలం డిప్యూటీ తహసిల్దార్ రావులపల్లి సత్యనారాయణ మరియు గ్రామ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి హాజరై జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. విద్యార్థులు ప్లకార్డ్స్ పట్టుకొని నినాదాలు చేస్తూ గ్రామంలో తిరుగుతూ గ్రామస్తులను యువతి యువకులను చైతన్య పరిచారు. గ్రామ కూడలిలో బిఎల్ఓ భీముడి లక్ష్మీ,అధికారుల చేత విద్యార్థుల చేత, ఉపాధ్యాయుల చేత,గ్రామస్తుల చేత ఓటర్ల ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ మాట్లాడుతూ 18 సంవత్సరాలు నిండిన యువతి యువకులు తప్పకుండా ఓటు నమోదు చేసుకుని హక్కును వినియోగించుకోవాలని కోరారు. మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఓటు వేయాలని ఓటు శాతాన్ని పెంచాలని ఓటర్లను కోరారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చసుదర్శన్ మాట్లాడుతూ నేను తప్పకుండా ఓటు వేస్తాను అనే నినాదంతో యువత ముందుకు రావాలని ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఓటు ప్రజాస్వామ్యంలో వజ్రాయుధం లాంటిదని ప్రజాస్వామ్య విజయానికి తొలిమెట్టు అని అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసిల్దార్ రావులపల్లి సత్యనారాయణ మాజీ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయులు అచ్చ సుదర్శన్, ఉపాధ్యాయులు లకావత్ దేవా, కంచ రాజు కుమార్, అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మీ,నందిపాటి సంధ్య విద్యార్థిని, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధం






## 18 సం" ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

### తహసిల్దార్ నాగరాజు

నడికుడ జనవరి 25 మేజర్ న్యూస్: నడికుడ మండల పరిధిలోని యువతి యువకులు 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు ఒక వజ్రాయుధం అని నడి కూడ తహసిల్దార్ నాగరాజు అన్నారు. శనివారం నడికుడ జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మండల విద్యాశాఖ అధికారి హనుమంతరావు ఆధ్వర్యంలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల తహసిల్దార్ నాగరాజు హాజరయ్యారు ఈ సందర్భంగా పాఠశాల నుండి బస్టాండ్ కూడాలి వరకు విద్యార్థులచే ఓటు హక్కు నమోదు ఓటు హక్కు వినియోగం పై బ్యానర్ ఏర్పాటు చేసి ర్యాలీ నిర్వహించడం జరిగింది. బస్టాండ్ కూడలి వద్ద ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలలో ఖర్చులు తగ్గించాలి

**- జీపీ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలి**

**- ప్రభుత్వ విప్ డోర్నకల్ ఎమ్మెల్యే డా. రాంచంద్రునాయక్**

**- మూన్య తండాలో వీధి దీపాల ఏర్పాటుపై అభినందన**



మరిపెడ,జనవరి 25,మేజర్ న్యూస్(సూర్య):గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,తండా అభివృద్ధి కోసం దాతలు ముందుకు రావటం అభినందనీయమని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే డా. జాటోతు రాంచంద్రునాయక్ అన్నారు.శనివారం ఆయన మరిపెడ మండలంలోని రేఖ్య తండా జీపి పరిధిలోని మూన్య తండాలో నూతనంగా ఏర్పాటు చేసిన 30వీధి దీపాలను ప్రారంభించారు.జీపీలోని ప్రజల సౌకర్యార్థం కాంగ్రెస్ రేఖ్యతండా గ్రామ పార్టీ అధ్యక్షుడు బానోతు లక్పతి నాయక్ తన సొంత ఖర్చులతో ఒక్కొ వీది దీపం రూ.1200లతో మొత్తం సుమారు రూ.50వేలతో ఏర్పాటు చేయటంపై ఎమ్మెల్యే సంతోషం వ్యక్తం చేశారు.తండా అభివృద్ధి కోసం ముందుకు వచ్చి సౌకర్యాలు కల్పించటం అభినందనీయమని ఎమ్మెల్యే కొనియాడారు.నియోజకవర్గ వ్యాప్తంగా జీపీ అభివృద్ధికి దాతలు ముందుకు రావాలని,రానున్న గ్రామపంచాయతీ ఎన్నికలకు వృథా ఖర్చులు చేయకుండా జీపీల అభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పెండ్లి రఘువీరారెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి గుగులోతు రవినాయక్,కాంగ్రెన్ నాయకులు బానోతు మనోహర్,వాంకుడోతు నరేష్,వాంకుడోతు రమేష్, బాలు,గుగులోతు శ్రీనివాస్, హనుమా నాయక్,గణేష్, తదితరులు పాల్గొన్నారు

## పై నుండి వచ్చాయి మాకు ఏమీ తెలియదు



శాయంపేట, జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలలో అసలైన అర్హులకు అవకాశం కల్పించకుండా ధనికులకు, ఉద్యోగస్తులకు మాత్రమే పథకాల లో అవకాశం కల్పించారని బిఎస్ఎస్, దళిత సంఘాల నాయకులు మగ్గం సుమన్, మారేపల్లి క్రాంతి కుమార్ ఆరోపించారు. శనివారం మండలం కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ముందు విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్లు , ఇందిరమ్మ భరోసా, నూతన రేషన్ కార్డులు, రైతు భరోసా వంటి పథకాలను దరఖాస్తు చేసుకున్న నిరుపేద కుటుంబాలకు కాకుండా గ్రామ సభలలో ధనికుల, ఉద్యోగస్తుల కుటుంబాల పేర్లు వినిపించడం హాస్యాస్పదంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యంపై నమ్మకంతో కాంగ్రెస్ ప్రభుత్వానికి అధికారం అప్పగించారని, ఇందిరమ్మ ఆశయాలకు అనుగుణంగా పాలన సాగించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాల అమలులో అసలైన లబ్ధిదారుల పేర్లు కనీసం లిస్టులో కూడా లేకుండా పోయాయని ఆవేదన వ్యక్తం చేశారు.దీనిపై స్థానిక ఎంపీడీవో ఫణి చంద్రను వివరణ కోరగా గ్రామ సభలలో చదివిన లిస్టులతో మాకు ఎలాంటి సంబంధం లేదని పై నుండి వచ్చాయి కాబట్టి మేము చదివి వినిపించామని తెలపడం హాస్యాస్పదంగా ఉందన్నారు. అధికారులు చెబుతున్న తీరును చూస్తే అసలైన అర్హులకు న్యాయం జరగకుండానే నిరుపేద కుటుంబాలకు అన్యాయం జరుగుతుందని అర్థమవుతుందన్నారు. అర్హులైన నిరుపేద కుటుంబాలకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన నాలుగు పథకాలలో అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరికిల్ల దేవయ్య, మారేపల్లి విజయ్, బాధితులు తుడుం రవీందర్, వరలక్ష్మి, పాపయ్య, అశోక్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థ ఎన్నికల కోసమే ఇందిరమ్మ ఇండ్ల డ్రామా



**ఆడుతున్న రాష్ట్ర ప్రభుత్వం**

**అర్హులైన పేదవారికి మొండిచేయి**

**బీజేపీ మండల అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ**

శాయంపేట, జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు బీమా, రైతు భరోసా కార్యక్రమాల ను రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామా ఆడుతుందని, అర్హులైన నిరుపేదలకు మొండి చేయి చూపిస్తుందని బిజెపి మండల పార్టీ అధ్యక్షులు నరహరిశెట్టి రామకృష్ణ ఆరోపించారు. శనివారం శాయంపేట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న ప్రజా పాలన గ్రామ సభల లో భాగంగా శాయంపేట మండలం లో కూడా గ్రామ సభలు నిర్వహించారని అన్నారు. మండలంలో నిర్వహించిన గ్రామసభలలో నిజమైన నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతులకు సంబంధించిన రైతు భరోసా, రైతు ఆత్మీయ భరోసా నాలుగు పథకాలలో దరఖాస్తు చేసుకున్న నిజమైన అర్హులకు దరఖాస్తు జాబితాలో వారి పేర్లు రాకపోవడం చాలా విడ్డూరంగా ఉందన్నారు. ఇండ్లు లేని నిరుపేద కుటుంబాలకు,అద్దె ఇంట్లో ఉంటున్న వారికి కూడా ఇండ్లు ఉన్నాయని వారిని జాబితా నుండి వారి పేర్లను తొలగించడం చాలా దౌర్భాగ్యం అని అన్నారు. ఎలాంటి భూమిలేని నిరుపేదలకు వంద రోజుల పని దినాలలో 2023 -2024 లో పని చేసిన వారికే సంవత్సరానికి 12 వేల రూపాయలు ఇస్తామనడం ఎంతవరకు సమంజసం అన్నా రు.కొన్ని సంవత్సరాల నుండి జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా పనులు చేసిన వారి పేర్లు ఈ పథకం జాబితాలో లేకపోవడం చాలా సిగ్గుచేటని, ప్రభుత్వ పథకాలు భూమిలేని వారికి అని చెప్పి కొరివిలు పెట్టడం దౌర్భాగ్యం అన్నారు. ఈ పథకాలు ఏవి ప్రజలను బాగు చేయడం కోసం పెట్టినవి కాదని, రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను తమ వైపు ఏ విధంగా తిప్పుకోవాలని ఆలోచించి చేసిన ఇందిరమ్మ ఇండ్ల ఎన్నికల డ్రామా అని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా ఉపాధ్యక్షుడు కొత్తపల్లి శ్రీకాంత్, సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎర్ర రాకేష్ రెడ్డి,చేనేత సెల్ మాజీ జిల్లా కన్వీనర్ వనం దేవరాజ్, సీనియర్ నాయకులు కోమటి రాజశేఖర్, భూత్ అధ్యక్షులు కడారి చంద్రమౌళి, బత్తుల రాజేష్, పైడిమల్ల సుధాకర్, గొట్టిముక్కుల సుమన్ తదితరులు పాల్గొన్నారు.

# భారత రాజ్యాంగాన్ని మార్చే కుట్రలను తిప్పికొట్టాలి



**రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పిలుపు.**

హసన్‌పర్తి, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య).భారత రాజ్యాంగాన్ని మార్చేందుకు పాలకులు చెస్తున్న కుట్రలను తిప్పి కొట్టాలని రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య పిలుపు నిచ్చారు. 75 ఏళ్ళ భారత రాజ్యాంగ ఉత్సవాలలో భాగంగా డిబిఎఫ్ ఆధ్వర్యంలో హసన్‌పర్తి ఎర్రగట్టు గుట్ట పంక్షన్ హాల్ లో భారత రాజ్యాంగ పరిరక్షణ రాష్ట్ర సదస్సు శనివారం డిబిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు రౌతు రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సు కు ముఖ్య అధిదిగా హజరైన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ కొట్లాది మంది జివితాలలో వెలుగులు నింపిన భారత రాజ్యాంగాన్ని మార్చాడానికి ప్రయత్నించడం తగదన్నారు. భారత రాజ్యాంగ కాపాడుకొవడానకి ఎంతటి పొరాటానికైన సిద్దం కావాలన్నారు. డిబిఎఫ్ గత 25 ఏళ్ళు గా దళితుల పక్షాన డాక్టర్ అంబేద్కర్ మార్గంలో ప్రజలను చైతన్యవంతం చెస్తుందన్నారు. ఎడాది కాలంగా దళిత అభివృద్ధి శాఖ మంత్రి ని నియమించారా ?గత సంవత్సరం కాలంగా రాష్ట్రంలో దళిత అభివృద్ధి శాఖ మంత్రి ని నియమించకపొవడం పట్ల రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచారం వ్యక్తం చేసారు. రాష్రంలో ఇంకా కుల వివక్ష కొనసాగుతుందని కమిషన్ కు పిర్యాదు లు వస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. మానకొండూరు మాజీ ఎమ్మెల్యే,ప్రభుత్వ మాజీ విప్ అరెపల్లి మోహన్ మాట్లాడుతూ.. అన్యాయాలను ఎదిరించి హక్కులను అమలు చెసుకొవాలన్నారు. దళితుల ఐక్యంగా పొరాడాలన్నారు. అంబేద్కర్ ను కేంద్ర మంత్రి అమిషా అవమానపరిస్తే దేశం భగ్గుమన్నదన్నారు. డిబిఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు కొరివి వినయ్ కుమార్ మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా రాజ్యాంగ మహొూత్సవం జరుగుతుందన్నారు. రాజ్యాంగం లేకపొతే దళితులను మనుషులుగా చూసె వారు కదాన్నారు. ఒక మనిషికి ఒకే ఓటు ఒకే విలువ ను రాజ్యాంగం అందించిందన్నారు. ఈ దేశంలో కుల, మత, లింగ ప్రాంత, బాష బేదాలు వున్నప్పటికి ఈ దేశం ముక్కలు కాకుండా ఐక్యంగా వుంచినది భారత రాజ్యాంగ మేన్నారు. భారత రాజ్యాంగం మంటెనే సమానత్వం మని స్పష్టం చేశారు. డిబిఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ.. నవంబర్ 26 భారత రాజ్యాంగ దినోత్సవం నుండి గణతంత్ర దినోత్సవం జనవరి 26 వరకు 60 రోజుల పాటు రాష్ట్ర వ్యాప్తంగా భారత రాజ్యాంగ విలువల పరిరక్షణ ప్రచారొద్యమం చెపట్టామన్నారు. రాజ్యాంగాన్ని, అంబేద్కర్ ను ఆవమాన పరుస్తున్న మనువాదుల దుశ్యర్యలను ప్రతిఘటించాలన్నారు.

రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు డిబిఎఫ్ అధ్వర్యంలో ఆత్మీయ సన్మానం చేసి భారత రాజ్యాంగాన్ని అందజేశారు. డిబిఎఫ్ కార్యకర్తలకు అంబేద్కర్ జీవిత చరిత్ర పుస్తకాలను అందజేశారు. సదస్సు ప్రారంభానికి ముందు అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలలు వేసి రాజ్యాంగ పీఠిక ను ప్రతిజ్ఞ చేశారు. ఈ సదస్సు లో డిబిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మెట్ల శంకర్ రాష్ట్ర ఉపాధ్యక్షులు చుంచు రాజేందర్, జాతీయ మాల మహానాడు జాతీయ ఉపాధ్యక్షులు మన్నే బాబురావ్,డిఎచ్ పిఎస్ హనుమకొండ, వరంగల్ నాయకులు మనోహార్, సంఘి ఎలేందర్, జన్ను రవి, కేయు జాక్ చైర్మన్ డాక్టర్ మంద వీరస్వామి, గౌసంగి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు మంద మల్లేషం, మాల మహానాడు జిల్లా అధ్యక్షులు అంకేశ్వరపు రాం చందర్,రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బండి అశోక్, డాక్టర్ లక్ష్మి నారాయణ, డిబిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దుబాషి సంజీవ్, రాష్ట్ర కార్యదర్శి దాసరి ఎగొండ స్వామి, రాష్ట్ర నాయకులు చిలువేరు బిక్షపతి,బొర్ర సంపూర్ణ, మేకల అనిత, బౌతు రాధ, చుంచు నరేష్, పసులదాస్ ,దోమ కొమురయ్య, స్వామి,చుంచు రాజు, సందేల చిరంజీవి, భీమ్ శేఖర్, బ్యాగరి వేణు,వివిధ సంఘాల నాయకులు బిట్ల వెంకటేశ్వర్లు, తపమల్ల హస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉత్తమ అవార్డు తీసుకున్న బి ఎల్ ఓ గుగ్గిళ్ళ వెంకన్న



కొత్తగూడ, జనవరి 25 (మేజర్ న్యూస్ (సూర్య ) కొత్తగూడ మండలం ముస్మి గ్రామం కు చెందిన బి ఎల్ ఓ గుగ్గిళ్ళ వెంకన్న సేవలను గ్రామ మండల స్థాయి అధికారులు గుర్తించి 15 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగాములుగు కలెక్టర్ దివాకర ఐ ఏ ఎస్ చేతుల మీదుగా ఉత్తమ (బిఎల్ఓ) బూతు స్థాయి అధికారి అవార్డు తీసుకున్న గుగ్గిళ్ళ వెంకన్న బి ఎల్ ఓ ముస్మి పీ ఎస్ నెంబర్ 280 గల ఓటర్లు గ్రామ అధికారులు గ్రామస్తులు తను అందుకున్న అవార్డును బట్టి తన పట్ల అధికారులు చూపినగుర్తింపును బట్టి హర్షం వ్యక్తం చేశారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన డీఎంహెచ్వో మురళీధర్



నెల్లికుదురు జనవరి 25 మేజర్ న్యూస్(సూర్య) మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం డి ఎం హెచ్ ఓ గుండాల మురళీధర్ ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు.అనంతరం ఆయన మాట్లాడుతూఆరోగ్య కేంద్రంలోని హాజరు రిజిస్టర్,ఓపి రిజిస్టర్,ఈనెట్ తనిఖీలను నిర్వహించినట్లు తెలిపారు.ఆరోగ్య కేంద్రం పరిసరాలను పరిశీలించి తగు జాగ్రత్తలు సూచనలు చేశారు.ఆరోగ్య కేంద్రానికి వచ్చేప్రతి ఒక్కరికి వైద్యులు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వైద్యాధికారిణి శారద,ఆరోగ్య కేంద్రం సిబ్బంది తదితరులుఉన్నారు.

## ప్రతి వ్యక్తి బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలి



పర్వతగిరి (జనవరి 25 )సూర్య న్యూస్ ప్రతి ఒక్కరూ ఓటుహక్కును బాధ్యతగా వినియోగించుకోవాలని తహసీల్దార్ వెంకటస్వామి అన్నారు. వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం ఏబీ తండా జీపీ వద్ద 15వ జాతీయ ఓటర్ల దినోత్సవ సందర్భంగా ఓటు యొక్క ప్రాముఖ్యత పై స్థానికులతో ప్రతిజ్ఞ చేయించారు. అలాగే పర్వతగిరి హైస్కూల్లో హెడ్మాస్టర్ పాక రమేశ్ బాబు స్టూడెంట్లతో ప్రతిజ్ఞ చేయించి అనంతరం మాక్ పోలింగ్ నిర్వహించారు. ఈ పోలింగ్లో పదవతరగతి స్టూడెంట్ మనికంఠ తన సమీప స్టూడెంట్ వెంకన్న పై 7ఓట్ల తేడాతో గెలుపొందాడు. సోషల్ వెల్ఫేర్ విద్యార్థుల ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ వరకు ఓటు యొక్క ప్రాముఖ్యతపై ర్యాలీ నిర్వహించారు.

## యువత డ్రగ్స్ కు బానిసలు కావద్దు

## కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య మల్లారెడ్డి






హసన్పర్తి, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య).దేశ భవిష్యత్తు యువతపైనే ఆధారపడి ఉందని, యువత మత్తుకు బానిసలు కాకూడదని కాకతీయ యూనివర్సిటీ రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి పిలుపునిచ్చారు.నెహ్రూ యువ కేంద్ర, వరంగల్ నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సోషల్ డిఫెన్స్ సౌజన్యంతో యువజన వ్యవహారాలు మరియు క్రీడల మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం సహకారంతో కాకతీయ యూనివర్సిటీలో మాథెమాటిక్స్ డిపార్ట్మెంట్ సెమినార్ హాల్ లో మత్తు, మాదకద్రవ్యాల నియంత్రణ పై ఉమ్మడి వరంగల్ జిల్లాలోని ఎంపిక చేయబడిన 25 మంది యువతీ యువకులకు రెండు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని రిజిస్టర్ ఆచార్య మల్లారెడ్డి, నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్, మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ భారవి శర్మ లు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లా యువజన అధికారి చింతల అన్వేష్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిజిస్టర్ మల్లారెడ్డి మాట్లాడుతూ.. మాదక ద్రవ్యాల దుర్వినియోగం లేని సమాజ స్థాపన లక్ష్యంగా యువత పని చేయాలని, మాదక ద్రవ్యాల కి బానిస కాకుండా మంచి భవిష్యత్తు నిర్మించుకోవాలనీ సూచనలు చేశారు. ఆంటీ నార్కోటిక్స్ డిఎస్పి సైదులు మాట్లాడుతూ.. ఈ మధ్యకాలంలో యువత ఎక్కువగా గంజాయి మత్తులో పడి జీవితాలను పాడు చేసుకుంటున్నారని, క్షణిక ఆనందం కోసం నిండు జీవితాన్ని బలి చేసుకోవద్దని, ఒకసారి అలవాటైతే అది వ్యసనంగా మారుతుందని మత్తుకు బానిసలు కావద్దని యువతకు సూచించారు. రిసోర్స్ పర్సన్స్ గా ప్రముఖ సైక్రియాటిస్ట్ డాక్టర్ ప్రహసిత్, పిపిటి ప్రెజెంటేషన్ తో



యువత కి మాదక ద్రవ్యాలు తీసుకుంటే ఇలాంటి అనర్ధాలు జరుగుతాయో వివరించడం జరిగింది. తమ చుట్టూ పక్కల ఎవ్వరైనా మాదక ద్రవ్యాలు సేవిస్తూ కనిపిస్తే డైల్ 100 నెంబర్ మరియు హెల్ప్ లైన్ నంబర్ 1933 కి తెల్పవల్సిందిగా యువత ను కోరారు.

ఈ కార్యక్రమంలో మ్యాథమెటిక్స్ డిపార్ట్మెంట్ విభాగ అధిపతి డాక్టర్ భారవి శర్మ , హాస్టల్స్ డైరెక్టర్ డా.ఎల్.పి. రాజ్ కుమార్, జాతీయ యువజన అవార్డు గ్రహీత డాక్టర్ ఆకులపల్లి మధు, న్యాయవాది బానోతు మహేందర్, ఎక్స్ ఎన్ వై కే వాలంటీర్స్ వెల్దండీ సురేష్ , గాలి బిక్షపతి లు పాల్గొన్నారు.

# ఎన్నికల హామీలను మరచిన కాంగ్రెస్





### కళ్యాణ లక్ష్మి వెయ్యి నూట పదహారులతో పాటు బంగారం ఏది

### అటకెక్కిన ఆరు పథకాలు

### ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు ఏవి

### రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ

రాజయ్యధర్మసాగర్ జనవరి 25 (మేజర్ న్యూస్) కాంగ్రెస్ పార్టీ ఎన్నికలకు ముందు ప్రజలకు ఇచ్చిన హామీలను మరిచిపోయి 6 గ్యారంటీలను అటుకు ఎక్కించారని తొలి ఉప ముఖ్యమంత్రి, స్టేషన్పూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య విమర్శించారు.ధర్మసాగర్ మండల కేంద్రంలో బీ ఆర్ ఎస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో రైతుల మద్దతుగా శనివారం నిరసన దీక్ష నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా పాల్గొని ప్రజలనుదేశించి మాట్లాడారు.కాంగ్రెస్ పార్టీ రైతులకు ద్రోహం చేసిందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా మోసం చేయడమే కాకుండా, వారి సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేస్తోందన్నారు.రైతు రుణ మాఫీ పూర్తిగా అమలు చేయలేకపోవడంతో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. వాగ్దానాలను కేవలం ప్రచారానికి పరిమితం చేయడం కాంగ్రెస్ అసమర్థతకు నిదర్శనంగా నిలుస్తోందన్నారు.రైతు భరోసా పథకం కింద రూ. 15,000 అందించాలనే తమ డిమాండ్ను తక్షణమే అమలు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. రైతుల సమస్యలను పక్కదోవ పట్టించే కాంగ్రెస్ పార్టీ తీరుపై ప్రజలు గట్టిగా స్పందించాలని పిలుపునిచ్చారు.రైతు సమస్యలు పరిష్కారం కాకుండా ఉంటే, కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వైఖరికి ప్రజలు తగిన జవాబు చెబుతారు అని అన్నారు.స్థానిక సంస్థల ఎన్నికల లబ్ధి కోసమే కొత్త పథకాల తో మోసానికి తెరలేపిందని విమర్శించారు.ఎన్నికల ముందు అందరికి పథకం అని ఇప్పుడు అన్నిటికి ఆంక్షలు విధిస్తున్నారని ప్రజలు అన్ని గమనిస్తూనే ఉన్నారని,రాబోవు కాలంలో కాంగ్రెస్ పార్టీ మోసానికి తగిన గుణపాఠం ప్రజలు నేర్పిస్తారని అన్నారు.ఈ దీక్షలో జిల్లా పరిషత్ స్టాండింగ్ కమిటీ మాజీ సభ్యులు ,మాజీ ఎంపీపీ మారపాక రవి, కూడా డైరెక్టర్ ఆకుల కుమార్, ధర్మసాగర్ మండల సర్పంచ్ల ఫోరం మాజీ అధ్యక్షులు కర్ర సోమిరెడ్డి, మండల కోఆర్డినేటర్ లాల్ మొహమ్మద్, మహేందర్ రెడ్డి, ధర్మసాగర్ మండల అధికార ప్రతినిధి బైరపాక జోజి, బొడ్డు ప్రభుదాస్, నర్సింగరావు, భూపతి రాజు, సోంపల్లి కరుణాకర్ , జుబేదా లాల్ మహమ్మద్ , తోక లక్ష్మి,బాలరాజు, బొడ్డు బాలు, మాచర్ల సుదర్శన్,తదితరులు పాల్గొన్నారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకల్లో భారత రాజ్యాంగ నిర్మాత డా.,బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటంఉంచాలి

### మండల అధ్యక్షులు కారం ప్రశాంత్



నెల్లికుదురుజనవరి 25 మేజర్ న్యూస్(సూర్య)భారత రాజ్యాంగం అమలులోకి వచ్చిన రోజు జనవరి 26 నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల్లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటాన్ని మండల కార్యాలయాలు,గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు వ్యాపార సంస్థలలో నిర్వహించే గణతంత్ర వేడుకల్లో డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటం ఉండే విధంగా చర్యలు తీసుకోవాలనిమాల మహానాడు మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ అన్నారు. శనివారంమండల కేంద్రంలోని తహశీల్దార్ కోడి చింతల రాజు,మండలఎంపీడీవోబాలరాజ్, మండల వ్యవసాయ అధికారి యాస్మిన్,మండల వైద్యాధికారి శారద గార్లను కలిసి మండల అధ్యక్షులు కారం ప్రశాంత్ వినతి పత్రంఅందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారులు డా.,, బీ.ఆర్ అంబేద్కర్ గారి చిత్రపటం ఉండేలాగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని అన్నారు ఈ కార్యక్రమంలో రావిరాల గ్రామ అధ్యక్షులు ఆరే ఐలయ్య తదితరులు పాల్గొన్నారు.

## నడికుడలో మాజీ ఎమ్మెల్యే చల్లా దిష్టిబొమ్మదహనం



నడి కూడ జనవరి 25 మేజర్ న్యూస్: మీడియా సమావేశంలో పరకాల మాజీ శాసనసభ్యులు చల్లా ధర్మారెడ్డి చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ నడికుడ మండల కేంద్రంలో పరకాల శాసనసభ్యులు ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు కాంగ్రెస్ మండల శాఖ ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే చల్లా దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. అనంతరం ధర్మారెడ్డి డౌన్ డౌన్ అంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఎమ్మెల్యే రేవూరి చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే అభివృద్ధి ప్రదాత పై అప నిందలు మోపుతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మండల సమన్వయ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడి చేసిన వారు క్షమాపణ చెప్పాలి

### ఫీల్డ్ అసిస్టెంట్ల సంఘం

### జిల్లా అధ్యక్షులు పార్నందుల మహేందర్



భీమదేవరపల్లి, జనవరి 25(మేజర్ న్యూస్ సూర్య):నిర్మల్ జిల్లా సోన్ మండలం సాకేర గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్ పై దాడి చేసిన వారు వెంటనే క్షమాపణ చెప్పాలని ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం హనుమకొండ జిల్లా అధ్యక్షుడు పార్నందుల మహేందర్ డిమాండ్ చేశారు. సాకేర గ్రామంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ముసాయిదా జాబితాను చదువుతున్న శ్రీనివాస్ పై గ్రామ సభలో దాడి చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కు, ఫీల్డ్ అసిస్టెంట్లకు ఎలాంటి సంబంధం లేదని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక నేరుగా సి ఆర్ డి నుంచి వస్తుందన్నారు. ఈ పథకానికి లబ్ధిదారుల ఎంపికలో ఫీల్డ్ అసిస్టెంట్ల ప్రమేయం ఏమాత్రం ఉండదని పేర్కొన్నారు. ఈ పథకం కేవలం భూమిలేని నిరుపేదలను మాత్రమే వర్తిస్తుందని అన్నారు. ఫీల్డ్ అసిస్టెంట్ లపై దాడులు జరగకుండా ప్రభుత్వం, ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# మేరు సంఘం క్యాలెండర్ ను ఆవిష్కరించిన మంత్రి కొండా సురేఖ



### - మేరు కులస్తుల సమస్యలను పరిష్కరించి వారికి అండగా ఉంటానన్న మంత్రి కొండా సురేఖ

### - స్కూల్ యూనిఫామ్ కుట్టు పని ప్రభుత్వ పరంగా వారికి వచ్చే విధంగా కృషి చేస్తానన్న మంత్రి

వరంగల్, జనవరి 25 : మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మేరు సంఘం, వరంగల్ జిల్లా - 2025 క్యాలెండర్ ని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, దేవాదాయ శాఖ మంత్రివర్యులు కొండ సురేఖ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ మేరు కులస్తుల సమస్యలు పరిష్కరించడంలో ముందు ఉంటానని, వారి న్యాయమైన డిమాండ్లను నెరవేర్చుటకు సహాయపడతానని, మేరు కులస్తులకు ప్రభుత్వ పథకాలైన ఇందిరమ్మ ఇండ్లలో, రేషన్ కార్డులలో న్యాయం చేస్తానని, వారు టైలర్ పని చేసుకుంటూ కుల వృత్తిపై జీవనం సాగిస్తున్నారని, నిరుపేద మేరు కులస్తులకు పెద్ద మేకర్, జుకి కుట్టు మిషన్లను అందిస్తానని, స్కూల్ యూనిఫామ్ కుట్టు పని ప్రభుత్వ పరంగా వారికి వచ్చే విధంగా కృషి చేస్తానని అన్నారు. వరంగల్ రంగశాయిపేటలో మేరు కులస్తుల ఆధీనంలో ఉన్న స్మశాన వాటిక స్థలంలో మేరు కులస్తులకు ఉపయోగపడే విధంగా కమ్యూనిటీ హాల్ ను 50 లక్షల రూపాయలతో మంజూరు చేసి, భవనం నిర్మిస్తానని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మేరు సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు పెండ్యాల హరిప్రసాద్ మేరు, ప్రధాన కార్యదర్శి దోమకొండ శ్రీనివాస్, కోశాధికారి రామగిరి యాదగిరి స్వామి, రాష్ట్ర నాయకులు తాళ్ల సంపత్ కుమార్, భోలకొండ రవితేజ,గూడూరు బాలాజీ, కర్నె రవీందర్,జిల్లా లీగల్ అడ్వైసర్ రాయబారపు బిక్షపతి, జిల్లా మహిళా అధ్యక్షురాలు సోమ లక్ష్మీ,హనుమకొండ జిల్లా అధ్యక్షులు తాళ్ల దయాకర్, వరంగల్ పట్టణ అధ్యక్షులు వోడపల్లి వీరన్న, వరంగల్ మండల అధ్యక్షుడు సోమ మధు, ఖిలా వరంగల్ మండల అధ్యక్షుడు పొడిశెట్టి సుధాకర్, జిల్లా నాయకులు సోమ శివకుమార్, ఓడపల్లి చక్రపాణి, ఓడపల్లి గోవర్ధన్ , కీర్తి రాజేంద్రప్రసాద్, గూడూరు సతీష్ , సోమ అశోక్,గట్ల శ్రీనివాస్, గట్ల సతీష్ ,గట్ల వాసు, సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య ఉప కేంద్రాన్ని సందర్శించిన పిఆర్ సి బృందం





శాయంపేట, జనవరి 25, మేజర్ న్యూస్ సూర్య : మండలంలోని కొప్పుల గ్రామంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య ఉప కేంద్రాన్ని శనివారం తమిళనాడు రాష్ట్రానికి చెందిన పాపులేషన్ రీసెర్చ్ సెంటర్ ( పిఆర్ సి ) డాక్టర్ రాజ్ కుమార్, డాక్టర్ శరవన్ కుమార్ బృందం సందర్శించారు. ఈ సందర్భంగా వారు ప్రాథమిక ఆరోగ్య సబ్ సెంటర్ పరిధిలో అందుతున్న సేవలను, ఆరోగ్య కేంద్రంలోని మందులను, రికార్డులను పరిశీలించారు. గ్రామంలో ఫీల్డ్ విజిట్ చేసి లబ్ధిదారుల నుండి వారికి అందుతున్న ఆరోగ్య సేవలు వివరాలను, అభిప్రాయాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా టీబి అధికారి డాక్టర్ హిమబిందు, ఉప్పుల ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి శశి కుమార్, హెచ్ఈఓ వెంకటేశ్వర వర్మ, తాహార్ హుస్సేన్, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

# యువత చెడు మార్గాన్ని అనుసరించకుండా కష్టపడి వృద్ధిలోకి రావాలి





### బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల టిఫిన్,మీల్స్ సెంటర్ ని ప్రారంభించిన యాదవరెడ్డి

నెల్లికుదురు జనవరి 25 మేజర్ న్యూస్(సూర్య) యువతడబ్బు సంపాదించడానికి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా కష్టపడి వృద్ధిలోకి రావాలని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎదల్ల యాదవ రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని క్రాస్ రోడ్డు వద్ద నైనాల గ్రామానికి చెందిన ప్రోప్రేటర్ హరిప్రసాద్ ఆంధ్ర టిఫిన్ మీల్స్ సెంటర్ ని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులుఎదల్లయాదవ రెడ్డి వ్యవస్థాపకులుహరి ప్రసాద్ తో కలిసి రిబ్బన్ కట్ చేసిప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ వ్యాపారం దినదిన అభివృద్ధి చెందుతూఉండాలని ఆకాంక్షించి,శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసంరమేష్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్ గౌడ్,మాల మహానాడు జాతీయనాయకులు అశోధా భాస్కర్,డిజిటల్ మీడియా రాష్ట్రప్రధాన కార్యదర్శి బొడ్డు అశోక్,బిఆర్ఎస్ సీనియర్ నాయకులు చిర్ర శ్రీనివాస్, నాయకులు ఎండి మౌలానా,ఓరుదోలు యాకయ్య,బత్తిని అజయ్,విజయ్ యాదవ్,కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కుమ్మరి కుంట్ల మౌనేందర్ తదితరులుపాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి పరామర్శ



పర్వతగిరి (జనవరి 25 )సూర్య న్యూస్ వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని కల్లెడ గ్రామానికి చెందిన సీనియర్ వ్యాపార వేత్త ధర్మిని నారాయణ అనారోగ్యంతో శనివారం మృతి చెందారు .వారి కుటుంబ సభ్యులను హన్మకొండ ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు ఉమ్మడి జిల్లా బార్ అసోసియేషన్ వైస్ చైర్మన్ తాటికొండ కృష్ణమూర్తి వరంగల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ ఉపాధ్యక్షులు దారంపూర్ణ చందర్ కేసముద్రం చాంబర్ మాజీ సెక్రెటరీ చిదురాల వసంతరావు వరంగల్ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ బాధ్యులు చిదురాల శ్రీనివాస్ శివనగర్ వేణుగోపాల్ ఆర్యవైశ్య మహాసభ జిల్లా యువజన విభాగం సెక్రెటరీ తదితరులు నారాయణ మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. నారాయణ మృతి గల కారణాలను అడిగి తెలుసుకొని కుటుంబ సభ్యుల్ని ఓదార్చారు. కార్యక్రమంలో కల్లాడ గ్రామస్తులు సంపెల్లి వెంకటేశ్వర్లు దొమ్మటి కొమురయ్య గణేష్ లచ్చయ్య అశోక్ దొడ్డ రమేష్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం



కొత్తగూడ జనవరి 25 (మేజర్ న్యూస్ (సూర్య)కొత్తగూడ మండల కేంద్రంలో ఓటర్ల దినోత్సవం సందర్భంగా శనివారం ర్యాలీ నిర్వ హించారు. ఓటర్ల దినోత్సవ కార్యక్రమాల్లో తహసీల్దార్ రమాదేవి,ఎస్ ఐ కుశకుమార్ విద్యార్థు లతో ప్రదర్శన నిర్వహిం చారు.ఓటు హుక్కుపై అవగాహన కల్పించారు. విద్యార్థులందరూ కలిసి మానవహారంగా ఏర్పాడి నినాదాలు చేశారు.విద్యా ర్థులచేత ప్రతిజ్ఞ చేయించి, ప్రజాస్వామ్యంలో ఓటు హక్కును ఓటు విలువ లను ప్రతి ఒక్కరూ విని యోగించుకోవాలని అధి కారులు ప్రజలకు పిలుపు నిచ్చారు.

### ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మృతుని కుటుంబానికి అర్థిక సహాయం



జఫర్గడ్ మండల కేంద్రంనికి చెందిన గుర్రపు సతీష్ తల్లి గుర్రపు పుశమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులకు ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో 25 కేజీల బియ్యం వేయి రూపాయల నగదును పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా నాయకులు చిటిమల్ల కృష్ణమూర్తి. మండలాధ్యక్షులు అంచురి యుగంధర్. కార్యదర్శి సోమేశ్వర్. కోశాధికారి అశోక్ గ్రామ శాఖ అధ్యక్షులు శ్రవణ్ కుమార్. ఉపాధ్యక్షులు సంతోష్ సుదీర్. సలహా సంఘం సభ్యులు పాలకుర్తి రాజయ్య పాల్గొన్నారు

## డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్)మండల కమిటీ ఎన్నిక

### కొత్తగూడ డీటీఎఫ్ అధ్యక్షులు గా చాట్ల పొట్టయ్య కార్యదర్శి గా వాసం ప్రభాకర్



కొత్తగూడ, జనవరి 25 (మేజర్ న్యూస్ (సూర్య) డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్(డిటిఎఫ్)మండల కమిటీ ని శనివారం నాడు డీటీ ఎఫ్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్ ఆధ్వర్యం లో ఎన్నుకోవడం జరి గింది, మండల నూతన కమిటీ అధ్యక్షులుగా చాట్ల.పొట్టయ్య, ప్రధాన కార్యదర్శి గా వాసం ప్రభాకర్ లను కొత్తగూడ లో డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ కొత్తగూడ మండల శాఖ సర్వసభ్య సమావేశం మండల అధ్య క్షులు చాట్ల పొట్టయ్య గారి అధ్యక్షతన జరిగింది,ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు నెల్లుట్ల భాస్కర్,జిల్లా ఉపాధ్యక్షులుఈసాల.లక్ష్మయ్యలుఎన్నికలనిర్వహించారుఈ సమావేశంలో ప్రధాన కార్యదర్శి వాసం. ప్రభాకర్ నాలుగు సంవత్సరాల నివేదికను సమావేశంలో ప్రవేశపెట్టినారు. సమావే శంలో పాల్గొన్న సభ్యులు నివేదికపై సమగ్రంగా చర్చించి నివేదిక బాగుం దని, మండల కమిటీ పని విధానం చాలా బాగా ఉందని ఏకాభిప్రాయ పడి నారు,నివేదికను ఏకాభి ప్రాయంతో ఆమోదిం చారు. అనంతరం జిల్లా అధ్యక్షులు ఎం భాస్కర్ ఎన్నికల అధికారిగా మరి యు ఎన్నికల పరిశీలకు లుగా ఈ. లక్ష్మయ్య లు వ్యవహరించగా నూతన మండల కమిటీని ఎన్ను కోవడం జరిగింది. అధ్యక్షులుగా చాట్ల. పొట్టయ్య ప్రధాన కార్యదర్శిగా వాసం. ప్రభాకర్ ఉపాధ్యక్షులుగా జాటోత్. జుమ్మేలాల్, ఈసం. ప్రమీల ,అజ్మీర. కోటేశ్వర్ కార్యదర్శులుగా ఎన్ .సుమన్, బీదశరథ్ ,ఏలేంద్ర ,డి .సుధాకర్ మరియు జిల్లా కౌన్సిలర్ గా నెల్లుట్ల,భాస్కర్,డి సరస్వతి లక్కాకుల. రమేష్,ఆడిట్ కమిటీ కన్వీనర్ గా యాప .బ్రహ్మయ్య, సభ్యులుగా ఎన్. కృష్ణమోహన్ విజయ ప్రదీప్,అకాడమిక్ సెల్ ఇన్చార్జులుగా ఎ.రవీందర్ రెడ్డి, మండల.రాజ్ కుమార్, ఎండి పాషా మియా ,భానోత్ వెంకన్న లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారిగా వ్యవహరించిన జిల్లా అధ్యక్షులు ఎన్ భాస్కర్ మాట్లాడుతూ. పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల అన్ని బిల్లులను చెల్లించా లని, బకాయి పడ్డ డి ఏ లను విడుదల చేయాలని మరియు పిఆర్సి నివేదిక ను తెప్పించుకొని పిఆర్సిని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## మంత్రి కిషన్ రెడ్డి మతిలేకుండా మాట్లాడుతున్నాడు



స్టేషన్ ఘనపూర్, జనవరి25,మేజర్ న్యూస్(సూర్య):సీఎం రేవంత్ రెడ్డి దావోస్ పెట్టుబడుల కొరకు రూ. 1,78,950 కోట్ల రూపాయలఒప్పందం కుదుర్చుకున్నప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు ఎం మాట్లాడారో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి కూడా అదేవిధంగా మాట్లాడటం సిగ్గుచేటని కాంగ్రెస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గ ఇంచార్జ్ కొలిపాక సతీష్ అన్నారు.శనివారం జనగామ జిల్లా స్టేషన్ ఘనపూర్ డివిజన్ కేంద్రంలో విలేకర్లతో సతీష్ మాట్లాడుతూ11 ఏళ్ళుగా తెలంగాణకు ప్రజలకు అర్థం కానీ సీక్రెట్ ఏమిటంటే కేసీఆర్ కు నొప్పి వస్తే బీజేపీ మంత్రి కిషన్ రెడ్డి సౌండ్ చేయడమనేది అన్నారు.గతంలో కేటీఆర్ దావోస్ వెళ్లి వెలగబెట్టినప్పుడు లేవని కిషన్ రెడ్డి గొంతు సీఎం రేవంత్ రెడ్డి గారు 1,78,950 కోట్లు పెట్టుబడులకు ఒప్పందాలు కుదుర్చుకున్నప్పుడు లేస్తుందని ఎద్దేవాచేశారు. కిషన్ రెడ్డి మోదీ క్యాబినెట్ లో మంత్రి అనే విషయం మరిచిపోయి కేసీఆర్ కుటుంబానికి మద్దతుగా మాట్లాడడం హాస్యాస్పదమన్నారు. కేంద్రమంత్రి పదవిలో ఉండీ మీరు ఇప్పటివరకు తెలంగాణ కోసం ఎన్ని నిధులు తెచ్చారో ఎం అభివృద్ధి చేసారో ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ 10 సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి గా ఉండీ ప్రజలకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి వారి కుటుంబ సభ్యులు మాత్రం వేల కోట్ల రూపాయలు దోచుకొని దాచుకున్నారని ఆరోపించారు. నేడు ప్రతిపక్ష నేత కేసీర్ అసెంబ్లీ రావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు రమ్మన్నా రాకుండా ఫామ్ హౌస్ లో పడుకుంటున్నాడు తప్ప అసెంబ్లీ రావడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు 2 లక్షల రుణమాఫీ, ఇంటికి 200 యూనిట్లు కరెంట్ ఫ్రీ,రాజీవ్ ఆరోగ్య శ్రీ ద్వారా 5 లక్షల నుండి 10 లక్షల వరకు పెంచడం,మహిళలకు ఉచిత బస్,500 కు గ్యాస్ సిలిండర్ ఇస్తూ విద్యా,వైద్యం తో పాటు ప్రస్తుతం రేషన్ కార్డు,ఇందిరమ్మ ఇల్లు ఇస్తుంటే బిఆర్ ఎస్ పార్టీ నామరూపాలు లేకుండా పోతుందనే భయంతో బీఆర్ఎస్ నాయకులు సీఎం ను విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు.సీఎం రేవంత్ రెడ్డి చేస్తూన్నా అభివృద్ధిని చూసి బీజేపీ, బీఆర్ఎస్ తట్టుకోలేక పోతున్నారని ఇప్పటికైన ఆ రెండు పార్టీలు లేనిపోని విమర్శలు మానుకోవాలని హెచ్చరించారు.ఈ సమావేశంలోజిల్లా కార్యదర్శి మేకల మల్లేశం. యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ జానీ బాబా,శివునిపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు నీల రాములు,జిల్లా నాయకులు మామిండ్ల శ్రీనివాస్, కొండ వేణు,జంపాల శ్రీనివాస్, గట్టు సురేందర్ గౌడ్,నీల మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలకు బీఆర్ యస్ పార్టీ అండగా ఉంటుంది



### డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డి ఎస్ రెడ్యానాయక్

దంతాలపల్లిజనవరి25 (సూర్య మేజర్ న్యూస్ )గున్నపల్లి గ్రామములో కొండ కౌసల్య శనివారం అనారోగ్య%శీ%తో మృతి చెందగ ఆమె పార్థీవ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించిన డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే బి ఆర్ ఎస్ నాయకులు డి ఎస్ రెడ్యానాయక్ తదనంతరం,మండల సీనియర్ ఈనాడు పాత్రికేయులు జుజ్జురి వెంకటేశ్వర్లు తల్లి ఇటీవలె కుమ్మరికుంట్లలో మృతి,చెందగా ముత్తిలింగమ్మ చిత్రపటాలకు పూల మాల వేసి నివాళు లర్పించారు వారి కుటుంబాన్ని ఓదార్చారు,తదనంతరం,గున్నపల్లి గ్రామములో కౌసళ్య కుమారులు ల్ కొండ వెంకన్న,కొండ సుధాకర్ ఓదార్చి వారికి ధైర్యం చెప్పారు బి ఆర్ ఎస్ పార్టీ వారి కుటుంబాలకు ఎల్లవేళలా అండగ వుంటుందని సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ యస్ జిల్లా నాయకులు ఓలాద్రి మల్లారెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు ధర్మారపు వేణు,కిషోర్,వెంకట్ రెడ్డి ,భరత్,నాయకులు తండా రాములు,వెంకట్ రెడ్డి ,ముద్దుల సుధాకర్ రెడ్డి,తండా శ్రీనివాస్,వెంకన్న,మరియు పుర ప్రముఖులు పాల్గొన్నారు

## రామప్పలో సేవాటూరిజం అండ్ కల్చరల్ సొసైటీ టార్చ్ సంస్థ ఆధ్వర్యం లోహెరిటేజ్ వాక్







వెంకటాపూర్(రామప్ప) జనవరి 25 మేజర్ న్యూస్ సూర్య :జాతీయపర్యాటక దినోత్సవం పురస్క రించుకొని ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన యునెస్కో వరల్డ్ హెరిటేజ్ రామప్ప దేవాలయం వద్ద సేవా టూరిజం అండ్ కల్చరల్ సొసైటీ మరియు టార్చ్ సంస్థ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్స్ నిర్వహించడం జరిగింది. హెరిటేజ్ వాకులో స్థానిక ప్రజలు దేవాలయానికి వచ్చిన టూరిస్టులు డోర్నకల్ నుండి వచ్చిన బ్రిలియంట్ స్కూల్ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు కేంద్రపురావస్తు శాఖ సిబ్బంది పర్యాటక అభివృద్ధి సంస్థ సిబ్బంది సేవా టూరిజం వాలంటీర్స్ టార్చ్ సంస్థ వాలంటీర్స్ హెరిటేజ్ వాకులో పాల్గొన్నారు కాకతీయుల చరిత్ర మరియు పర్యాటక దినోత్సవ ముఖ్య ఉద్దేశాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ కుసుమ సూర్యకిరణ్ కేంద్రపురావస్తు శాఖ ఇన్చార్జి కుమారస్వామి మరియు సిబ్బంది పర్యాటక గైడ్స్ తడబోయిన వెంకటేష్, విజయ్ టార్చి సంస్థ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మంత్రి కొండా సురేఖ



వరంగల్ ప్రతినిధి జనవరి25 మేజర్ న్యూస్ (సూర్య)రోడ్డు ప్రమాదంలో గాయాలపాలై క్షేతగాత్రులుగా పడివున్న వారిని చూసి మానవత్వం చాటుకున్న మంత్రి కొండా సురేఖ.శనివారం ఓ అధికారిక కార్యక్రమంలో పాల్గొని హన్మకొండ వెళ్తున్న క్రమంలో జక్కలొద్ది క్రాస్ రోడ్డు (ఉర్సు గుట్ట) వద్ద యాక్సిడెంట్ జరిగిన సంఘటన లో క్షేత్రగాత్రులను చూసి కాన్వాయ్ ఆపి తన సిబ్బంది ని,పోలీసు లను వారికి సహాయం చేయాలని కోరారు.వాహనంలో గాయపడ్డ ఇద్దరు వ్యక్తులను ఎంజిఎం హాస్పిటల్ కు పంపించి వారిని దగ్గరుండి చూసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు.వారికి మెరుగైన వైద్యం అందించాలని ఎంజిఎం సూపరిండెంట్ కు ఫోన్ లో ఆదేశాలు జారీ చేశారు.అనంతరం వారి కుటుంబాలకు ధైర్యం చెప్పి ఏ సహాయం కావాలన్నా తప్పకుండా సంప్రదించాలని తెలిపారు.

# విద్యార్థులు క్రీడల్లో రాణించాలి







### మాజీ అంతర్జాతీయ హాకీ కోచ్ పెరుమాళ్ మధుకరన్

వరంగల్ ప్రతినిధి జనవరి25 మేజర్ న్యూస్ (సూర్య)విద్యార్థులు చదువు,క్రీడల్లో రాణించడం వలన విద్యార్థులకు మానసిక శారీరక ఉల్లాసాన్ని పెంచుతాయాని మాజీ అంతర్జాతీయ హాకీ కోచ్ పెరుమాళ్ మధుకరన్ అన్నారు. శనివారం ది హైదరాబాద్ పబ్లిక్ స్కూల్లో ఆరో వార్షిక క్రీడా దినోత్సవం వేడుకలు ప్రధాన ఉపాధ్యాయురాలు ఎల్. సరిత రెడ్డి అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు మాజీ అంతర్జాతీయ హాకీ కోచ్ పెరుమాళ్ మధుకరన్ పాల్గొని క్రీడా జ్యోతిని వెలిగించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి ఆటలు ఎంతో దోహదము చేస్తాయని, విద్యార్థి దశ నుండి విద్యతో పాటు క్రీడలలో కూడా పాల్గొని అన్ని రంగాలలో రాణించాలని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి క్రీడలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థులను అభినందించారు. తల్లిదండ్రులు, విద్యార్థులను చదువుతో పాటు ఆటలు, పాటలు, సంగీత సాహిత్యాలకు ప్రోత్సహించే విధంగా ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. ఆటల పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.ఈ సంవత్సరము క్రీడలలో రాణించిన నలంద బృందము వారు ఛాంపియన్ షిప్ అవార్డును అందుకున్నారు.ఈ కార్యక్రమంలో కాకతీయ యూనివర్శిటి కి చెందిన పరీక్షల విభాగాధిపతి డా.పద్మజా, రామంతా పూర్ హెచ్.పి.ఎస్ సీనియర్ స్కూల్ కో-ఆర్డినేటర్ బి. దీపిక, సరితా నరసింహా రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయుడు మహ్మద్ ఆసిఫ్ ఇక్బాల్, ఉపాధ్యాయులు,తల్లి దండ్రులు పాల్గొన్నారు.

## బి ఎన్ ఆర్ కె ఎస్ (భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం) ఛలో అంజయ్య భవన్ హైదరాబాద్ అంజయ్య భవన్ ని విజయవంతం చేద్దాం




కాజీపేట జనవరి 25 మేజర్ న్యూస్ (సూర్య) ఖాజీపేట భవన నిర్మాణ కార్మికుల అడ్డావద్ద బి ఎన్ ఆర్ కె ఎస్ (భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం) రాష్ట్ర కార్యదర్శి పంకెర్ల కుమారస్వామి, హనుమకొండ జిల్లా ఇంఛార్జి, జేరిపోతుల బిక్షపతి జిల్లా కోశాధికారి, చిక్కుడు సాయిలు, ఖాజీపేట మండల అధ్యక్షుడు ధర్నా పోస్టర్లు ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..గత 20 సంవత్సరాలుగా పోరాడి తెచ్చుకున్న వెల్ఫేర్ బోర్డును ప్రైవేటు కంపెనీలకు అమ్మాలని ప్రయత్నం చెస్తుందని. అమ్మడానికి ఈ ప్రభుత్వం సిద్ధంగా ఉందని అలా చేస్తే భవన నిర్మాణ రంగాల కార్మికులకు సంక్షేమ పథకాలు రావు అని కుమారస్వామి అన్నారు. అందుకని మన భవన నిర్మాణ రంగాల కార్మిక సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు కామల్ల ఐలన్నా పిలుపు మేరకు ఫిబ్రవరి 3వ తేదిన హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర కార్మిక శాఖా అంజయ్య భవనం ముందు మహా ధర్నాకు భవన నిర్మాణ10 రంగాల కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని, మన దమ్ము,మన సత్తా, చూపించి , మన సంక్షేమ బోర్డు కాపాడుకోవాలని కార్మికులకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సతీష్, సంపత్,ఎల్లేష్, నరేష్, ఉదయ్, కొంరయ్య, ఎల్లయ్య, బుగిలమ్మ, రాజమ్మ, సక్కుబాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎల్లాపూర్ ఎస్.పీ.ఆర్ పాఠశాల విద్యార్థుల ఉదారత



హసన్పర్తి, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య). హసన్పర్తి మండలం ఎల్లాపూర్ వద్దగల ఎస్.పి.ఆర్ విద్యార్థులు శనివారం హన్మకొండ లో గల అతిధి దివ్యాంగుల ఆశ్రమానికి, లార్డ్ వృద్ధ ఆశ్రమానికి నిత్యావసర సరుకులను పంపిణీ చేసి, తమ ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ గౌరీశెట్టి జగన్మోహన్ మాట్లాడుతూ.. నేటి సమాజంలో స్వార్థం పెరుగుతున్న తరుణంలో ఆశ్రమాలను స్థాపించి మానసిక స్థితి సరిగా లేని పిల్లలను చేరదీసి నిస్వార్థ దృక్పథంతో వారి బాగోవులను చూడడం చాలా అభినందనీయమని అన్నారు. నేటి విద్యార్థులు రేపటి తరాన్ని తీర్చిదిద్ది సమాజంలో బాధ్యతగా మెలుగుతూ చదువుతూపాటు పరోపకార గుణాన్ని చిన్నతనం నుంచి కలిగి ఉండాలని తల్లిదండ్రుల పట్ల, పెద్దలపట్ల గౌరవభావాన్ని పెంపొందించుకోవాలన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరిరావు మాట్లాడుతూ.. అనాధలను మానవత్వంతో ఆదుకోవడానికి సమాజంలో దాతృత్వం కల వ్యక్తులు ముందుకు రావాలన్నారు. తమ పాఠశాల విద్యార్థులు చిన్నతనం నుంచి సేవా దయాగుణం అలవర్చుకుని వారి ప్యాకెట్ మనీ నుంచి కొంత డబ్బులను ఇచ్చి ఇలాంటి ఉదాహరణ చాటుకున్నట్లు తెలిపారు. విద్యార్థులను అభినందించారు. అనంతరం నిర్వాహకులు నారగాని నరేష్ గౌడ్, సుజాత లకు ఆశ్రమానికి అవసరమైన బియ్యం, నిత్యవసర వస్తువులు, ఎలక్ట్రిక్ స్టవ్, పాత్రలు, ఇతర సామాగ్రిని అందించడం పట్ల పాఠశాల యజమాన్యాన్ని విద్యార్థులను అభినందించారు. చిన్నతనం నుంచే పెద్దలను వృద్ధులను గౌరవించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో విద్యార్థులను ప్రోత్సహించి భాగస్వామ్యులను చేసిన పాఠశాల ఉపాధ్యాయులైన గుండు రాజబాబు, కట్కూరి వెంకటరెడ్డి లను నిర్వాహకులు పాఠశాల యజమాన్యం అభినందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నేడు మండలంలో 4 పథకాలు ప్రారంభం భీమదేవరపల్లి ఎంపీడీవో వీరేశం



భీమదేవరపల్లి, జనవరి 25(మేజర్ న్యూస్ సూర్య):గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండల కేంద్రంలో రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలను నేడు లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు ఎంపీడీవో వీరేశం తెలిపారు. దీనికి సంబంధించిన ఏర్పాట్లపై మండల పరిషత్ కార్యాలయంలో శనివారం పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ముందుగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందేశం ప్రజలకు వినిపించనున్నారు. అనంతరం 4 పథకాలకు ఎంపిక చేసిన లబ్ధిదారులకు ప్రోసీడింగ్ కాపీలను అందజేయనున్నారు.

### మృతురాలి కుటుంబాన్ని ఆదుకున్న ఎన్ ఆర్ ఐ రామిరెడ్డి





ధర్మసాగర్ జనవరి 25 (మేజర్న్యూస్) ధర్మసాగర్ మండలంనారాయణగిరి గ్రామానికి చెందిన వక్కల కమలమ్మ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన ఎన్ఆర్ఐ వల్లపురెడ్డి రాం రెడ్డి అండగా నిలిచారు. శనివారం ఆమె మృతి పట్ల తీవ్ర ద్రిగ్బంది వ్యక్తం చేస్తూ మృతురాలి కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో, పిఎసిఎస్ డైరెక్టర్ మడికంటి రాజయ్య ,మాజీ సర్పంచ్ బుద్దే రమేష్ ,మాజీ ఉప సర్పంచ్ పుట్ట కుమార్ ,ఇందిరమ్మ కమిటీ సభ్యులు గంటే కృష్ణ, కాంగ్రెస్ నాయకులు వక్కల వీరన్న, వక్కల కరుణాకర్ ,వక్కల వెంకటనారాయణ , యాదగిరి, రాము , గూడూరు రాజు, వక్కల శ్రీనివాస్ , భాస్కర్ , రామన్న యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# ప్రజా పోరాటాల యోధుడు తీగల సత్యనారాయణ రావు







### ప్రజా పోరాటాల యోధుడు తీగల సత్యనారాయణ రావు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి,జనవరి 25,మేజర్ న్యూస్ (సూర్య ):ప్రజా పోరాటాల యోధుడు మహబూబాబాద్ నియోజకవర్గ మొదటిఎమ్మెల్యే తీగల సత్యనారాయణ రావు పోరాట స్ఫూర్తితో పోరాటాలు చేసి ప్రభుత్వాలను మేల్కొలిపి నిరుపేద ప్రజలకు మేలు జరిగేలా చూస్తామని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, ప్యానెల్ స్పీకర్ కూనంలేని సాంబశివరావు అన్నారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాలను పురస్కరించుకునిమహబూబాబాద్ జిల్లా కేంద్రం లో సి.పి.ఐ శ్రేణుల భారీ ర్యాలీ నిర్వహించారు.వీర తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి చిహ్నం,మహబూబాబాద్ తొలి ఎమ్మెల్యే తీగల సత్యనారాయణ రావు విగ్రహాన్ని ఎం.పి బలరాం నాయక్ , సి.పి.ఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి , ప్రభుత్వ విప్.డాక్టర్. రామచంద్రు నాయక్,ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ , సీపీఐ జిల్లా కార్యదర్శి విజయ సారథి తో కలసి సాంబశివరావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.అలుపెరగని పోరాటం చేసిన తీగల సత్యనారాయణ పోరాట పటిమను ఆదర్శంగా తీసుకొని నేటి యువత ప్రజా సమస్యల పరిష్కారం కోసం పోరాడాలని కోరారు. ఈ కార్యక్రమం లో సీపీఐ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

# ఓటు మన చేతిలో వజ్రాయుధం






### 5వ జాతీయ ఓటర్ల దినోత్సవ ర్యాలీలో జిల్లా ప్రముఖులు ఓటర్ చైతన్య పరిచే కరపత్రాలను ఆవిష్కరించిన జిల్లా జడ్జి నిర్మల గీతాంబా,కలెక్టర్ డా సత్య శారద

వరంగల్ ప్రతినిధి జనవరి25 మేజర్ న్యూస్ (సూర్య)ఏ వి వి జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి కోడి మాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించిన 5వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీలో ఏవివీ, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భాగంగా బయోటెక్నాలజీ అసిస్టెంట్ ప్రొఫెసర్ రాధిక,కోడిమల శ్రీనివాసరావు పర్యవేక్షణలో వాలంటీర్లు ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమంలో ఫ్లాష్ మాబ్ ఓటర్ సింబల్స్,ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు రూపొందించిన ఓటర్ చైతన్య కరపత్రములను వరంగల్ జిల్లా జడ్జి నిర్మల గీతాంబా, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అడిషనల్ కలెక్టర్ సంధ్యారాణి ఆవిష్కరించారు .ఈ సందర్భంగా కలెక్టర్ ఆహుతులను ఆకర్షించిన ఫ్లాష్ బాబు నిర్వహించిన వాలంటీర్లను ప్రోగ్రామ్ అధికారులైన రాధిక కోడిమాల శ్రీనివాసరావు లను అభినందించారు ఈ సందర్భంగా కోడిమాల శ్రీనివాసరావు మాట్లాడుతూ 15వ జాతీయ ఓటర్ల దినోత్సవం ర్యాలీ ముఖ్య ఉద్దేశం ప్రజల్ని చైతన్యపరిచి అత్యధికంగా “100% ఓటర్ నమోదు, 100% ఓటుకు వినియోగమే లక్ష్యం అన్నారు.ఓటును మించి ఏమీ లేదు ఓటు మన చేతిలో వజ్రాయుధం నినాదంతో ప్రజలను చైతన్య పరచడం ప్రతి ఒక్కరూ చేయాలన్నారు.ప్రపంచంలో అత్యధిక ఓటర్స్ ఉన్న దేశంగా నమోదు అయ్యారని తెలిపారు.మన ఓటు హక్కు చాలా ముఖ్యమని దీన్ని సరియైన రీతిలో మంచి అభ్యర్థిని ఎన్నుకున్నట్లయితే మనం దేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని సూచించారు. నిజాయితీ, సేవాగుణం,మంచి వ్యక్తులను ఎన్నుకోవాలని తద్వారా సమాజము, దేశము అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపాల్ సంజీవ, అధ్యాపకురాలు డాక్టర్ ఎస్ అనిత, సీనియర్ వాలంటీర్లు రాకేష్ , దివ్య ,ఎండి ఫయాజ్, దేవిశ్రీప్రసాద్, సాత్విక్, చిరంజీవి, రాజకుమార్,రాజశ్రీ, కరిష్మా, ఇందుమతి ,మన్మిత ,నికిత తదితరులు పాల్గొన్నారు.

# ఇనుగుర్తి మండల మైనార్టీ కమిటీ ఏర్పాటు



ఇనుగుర్తి, జనవరి 25, మేజర్ న్యూస్ (సూర్య): ఇనుగుర్తి మండలంలోని చిన్న ముప్పారం,చిన్న నాగారం,కోమటిపల్లి,ఇనుగుర్తి గ్రామాల ముస్లిం సోదరులు శనివారం వద్దిరాజు నారాయణ మెమోరియల్ పార్కు వద్ద ఇనుగుర్తి ముస్లిం మైనార్టీ సంక్షేమ సంఘాన్ని ఏర్పాటు చేశారు.ఆ సంఘానికి అధ్యక్షులుగా నభి సాహెబ్, ఉపాధ్యక్షులుగా జలీల్,యాకూబ్ పాషా,కార్యదర్శిగా అమీర్,కోశాధికారిగా ఎండి రహీం లను కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో ముస్లిం సోదరులు పాల్గొన్నారు.